TGTEL/25/A1132

**మంచిమాట**

సంతోషం సీతాకోకచిలుక లాంటిది. అందుకోవాలని వెంటపడితే చిక్కకుండా ఎగిరిపోతుంది. మన పని మనం చేసుకుంటూ ప్రశాంతంగా కూర్చుంటే వచ్చి పైన వాలుతుంది.

మానవాళికి
# జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..



'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 353 | ఆదివారం , జూన్ 21, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్

## పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా
# తెలంగాణ

- ఆరోగ్యమే అభివృద్ధికి అసలైన సూచిక
- పేదలకు అండగా నిలవడమే నిజమైన వైద్యం
- వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి
- వ్యాధి చికిత్స కంటే నివారణెళి మిన్న
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 20 :** ప్రజల ఆరోగ్యమే అత్యున్నతమైన అభివృద్ధికి అసలైన నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా హెల్త్ సమిట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగ నిపుణులు, ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, డిజిటల్ హెల్త్ రంగానికి చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదన్నారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని, వారి జీవితాంతం దాచుకున్న పొదుపు మొత్తం ఒక్క క్షణంలో కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు ఎటువంటి భయం లేకుండా ఆసుపత్రిలో అడుగుపెట్టేలా తక్కువ ధరకు వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. దేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలోనే తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎయిమ్స్ వంటి ఉన్నతమైన వైద్య విద్యాసంస్థలను స్థాపించి మిగతా2లో...



## మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

- 22,23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సిఎం
- వెంటనే కలసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం
- కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 20 :** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## ఒడిషాలో 47వేల కోట్లతో
# అభివృద్ధి పనులు

- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన



**భువనేశ్వర్,జూన్ 20 :** ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి మిగతా2లో...

## శాంతి ఒప్పందం వేళ
# మళ్లీ పీటముడి

- హార్ముజ్ మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన




## మూసీ నిర్వాసితులకు ముందు
# న్యాయం చేయండి

- ప్రభుత్వానికి బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**హైదరాబాద్,జూన్ 20 :** మూసీ పునరుద్ధరణకు భాజపా వ్యతిరేకం కాదని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బాధితులకు న్యాయం చేశాక, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఫణికుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా మిగతా2లో...

# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

- బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి
- సమిక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన




**హైదరాబాద్,జూన్ 20 :** తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి మిగతా2లో...

## ఆత్మవిశ్వాసంతో పరీక్షకు
# హాజరు కండి

- ఎలాంటి ఒత్తిడికి గురికావదందన్న సిఎం రేవంత్
- నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు




# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

- రూ. 2,000 చొప్పన 18,880 కోట్లు జమ
- హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



**కోల్‌కతా,జూన్ 20 :** పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి మిగతా2లో...

## రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు
# ప్రభుత్వం వచ్చింది : కేటీఆర్



**బోథ్,జూన్ 20 :** రాష్ట్ర ప్రభుత్వం పంటలు రైతుల నుంచి కోటాకు మించి కొనుగోలు చేయబోమన్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పండిన ప్రతి గింజ కూడా కొన్నదని.. పంటలు కొనబోమని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న మిగతా2లో...

# ఉచిత విద్య, వైద్యమే టీఆర్ఎస్ లక్ష్యం: కవిత

- కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదు
- టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత



**పరకాల,జూన్ 20 :** ఉచిత విద్య, వైద్యం ప్రజలందరికీ అందజేయడమే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శనివారం 'బాయి బాట' కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి వెళ్తూ మార్గమధ్యలో పరకాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు షోలో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి టిఆర్ఎస్ మిగతా2లో...

# ఖతార్ పాలకుల ఔదార్యం

- ట్రంప్‌కు 747 జంబో జెట్ గిఫ్ట్
- ఆవిష్కరించిన అమెరికా అధ్యక్షుడు




**వాషింగ్టన్,జూన్ 20 :** ఖతార్ పాలకులు తనకు గిఫ్ట్‌గా ఇచ్చిన 747 జంబో జెట్ విమానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఇకనుంచి ట్రంప్ కొంతకాలం పాటు ఇందులోనే ప్రయాణాలు చేయనున్నారు. ఈ విమానాన్ని ఆయన 'ఎగిరే వైట్‌హౌస్'గా అభివర్ణించారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో శుక్రవారం ఈ విమానం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇది ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన విమానం అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందులోని ఇంటీరియర్ డిజైన్, ఇంజిన్ల నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్ కంటే మిగతా2లో...

TGTEL/25/A1132
మానవాళికి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్దా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపడ రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరు కండి

**హైదరాబాద్,జూన్ 20** : నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.



# పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఒక దిశను చూపించారన్నారు. పేద దేశంలో వైద్యం అనేది విలాసంగా మారకూడదనే ఉద్దేశంతో ఆనాడు పునాది వేశారన్నారు. అదేవిధంగా 1975లో ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో వచ్చిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆశా వర్కర్ల వ్యవస్థ గ్రామీణ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చిందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చావుకు దగ్గర కాకూడదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని అన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తూ, గుండె, కిడ్నీ వంటి ఖరీదైన జబ్బులకు సైతం పేదవాడు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ఈ పథకం అండగా నిలిచిందన్నారు. వైద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ, టెలిమెడిసిన్, సరికొత్త పరికరాలు కేవలం కార్పొరేట్ వర్గాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు సైతం అందాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నాయకత్వం అనేది ఒక సర్టిఫికేట్ కాదు, అదొక బాధ్యత అని వ్యాఖ్యానిస్తూ, సైన్స్ అనేది సామాన్యుడికి, టెక్నాలజీ అనేది పేదవాడికి సేవ చేయాలన్నారు. ప్రస్తుత వైద్య విధానం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే 'ఇల్‌నెస్ కేర్' గా మాత్రమే ఉండిపోకూడదన్నారు. వ్యాధి రాకుండా ముందే నివారించే 'వెల్‌నెస్ కేర్' గా మారాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఐసీయూల కంటే వ్యాధి నివారణెళి అత్యంత చౌకైన మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నేడు దేశంలోనే పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా అవతరించిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రుల బలోపేతం, వైద్య విద్యాసంస్థల విస్తరణ, నర్సింగ్ మరియు పారామెడికల్ రంగాలను ప్రోత్సహించడం ద్వారా వైద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. వైద్య రంగంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం అనేది కేవలం వ్యాపార లాభాల కోసం కాకుండా, ప్రభుత్వ ఆశయాలకు ప్రైవేట్ రంగానికి ఉన్న నైపుణ్యాలను జోడించి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికే ఉపయోగపడాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో వైద్య రంగానికి అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాలను అందించడానికి తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఉన్న బలమైన ఫార్మాస్యూటికల్ బేస్, మెడికల్ డివైజెస్ పార్క్, ఐటీ టాలెంట్ మరియు ప్రభుత్వ అండదండల వల్ల తెలంగాణ ప్రపంచంలోనే మెడికల్ ఎక్సలెన్స్ ఇకోసిస్టమ్‌కు కేంద్రంగా మారిందన్నారు. ఇక్కడి నుంచే భారతదేశానికి, ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త హెల్త్ కేర్ ప్రొటోకాల్స్, డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు ప్రభుత్వం వచ్చింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం వెనక్కి తీసుకునే దాకా పోరాటం చేస్తామనన్నారు. 15 రోజుల కింద ప్రతి గింజ కొంటానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు. ఇక రైతన్నల పంటలు కొనబోమని క్యాబినెట్ సమావేశం పెట్టి మరి నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కేంద్రం నిర్ణయించిన నెలకే కొంటాము కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు అదనంగా కొనబోదని చెప్పిందన్నారు. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ రైతన్న దగ్గరికి ప్రతి గ్రామానికి తీసుకుపోవాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. మంత్రులంతా ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం పెట్టుకొని రైతన్నలకు శాపం లాంటి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇకపైన తెలంగాణలో పంటలు కొనబోమని రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మొత్తం రైతాంగానికి శాపంగా మారబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రభుత్వం ఇక్కడి నుంచి గింజలు కొనదట, వడ్లు కొనదట. రైతులు పండించే జొన్నలు, శనగలు కూడా కొనదట. మోదీ ప్రభుత్వం ఎంత కొనమంటే అంతే కొంటారట. అంటే ఎకరానికి 40 క్వింటాళ్ల వడ్లు పండించినా, రేపు మోదీ ప్రభుత్వం కోటా 10 క్వింటాళ్లే అని చెబితే, అంతే కొనుగోలు చేస్తారట. **కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి..** మిగిలిన 30 క్వింటాళ్లు బయట అమ్ముకోవాల్సి వస్తుంది. నిన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదే. నేను రైతులకు ఒకటే పిలుపు ఇస్తున్నాను.. అధికారులపై కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. మీరు ప్రకటించిన బోనస్ ఎక్కడ పోయిందని అడగాలి. మీరు హామీ ఇచ్చిన కొనుగోలు కేంద్రాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలి. మీ ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రైతుల పంటలు కొనబోమన్న రేవంత్ రెడ్డిని మేము వదిలిపెట్టమని హెచ్చరించారు. 15 రోజుల క్రితం నువ్వే కదా 'చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం' అని చెప్పింది. ఈరోజు ఏమైంది..? 'మోదీ మెడలు వంచుతా, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా' అని గొప్పలు చెప్పావు. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నావు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. ఆదిలాబాద్‌లో కూడా బీజేపీ ఎంపీ ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, ఈ 16 మంది ఎంపీలకు కూడా అంతే బాధ్యత ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మోదీ ప్రభుత్వం "మేము వడ్లు కొనము" అని చెప్పినప్పుడు, మొత్తం మంత్రివర్గంతో కలిసి మేమంతా ఢిల్లీకి వెళ్లామన్నారు. కేసీఆర్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరం ధర్నా చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, వడ్లు కొనుగోలు చేసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈరోజు ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి.



# పరేడ్ గ్రౌండ్ యోగాలో పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్,జూన్20**:అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. కేందప్రభుత్వం 2019లో పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో

# శాంతి ఒప్పందం వేళ మళ్లీ పీటముడి

**టెహ్రాన్,జూన్ 20**:అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం భీకర దాడులు చేస్తుండటాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన కారణంగా తాజాగా హర్మూజ్ మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు అని, దురాక్రమణ ఇలాగే కొనసాగితే మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా ప్రకటిం చినట్లు అక్కడి అధికారిక మీడియా పేర్కొంది.నౌకలు జలసంధి వైపు రావద్దని.. అలా వస్తే వాటి భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఎఖీఉఅ) స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చినప్పుడు మాత్రమే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఇదే సమయంలో, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు స్విట్జర్లాండ్‌కు తమ బృందం వెళ్తున్నట్లు ఇరాన్ వెల్లడించింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలోనే స్విస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై రెండు దేశాలు చర్చలు జరిపేందుకు శుక్రవారమే అక్కడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. అది వాయిదా పడిన విషయం తెలిసిందే.

# ఖతార్ పాలకుల ఔదార్యం

(మొదటి పేజీ తరువాయి)

వేగంగా.. ఎక్కువ దూరం ప్రయాణిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖతార్ పాలకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జులై 4న జరగనున్న అమెరికా 250వ స్వాతంత్య వేడుకల్లో నిర్వహించే విమానాల ప్రదర్శనల్లో ఈ విమానం కూడా పాల్గొనే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. కాగా.. విమానం లోపల లెదర్ సీట్లు, గోల్డ్ షేడ్స్‌తో కూడిన లేత గోధుమ రంగు గోడలు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు 747- 200బి ఎయిర్‌ఫోర్స్ వన్ హోదాలో అమెరికా అధ్యక్షుడికి అధికారిక విమానంగా ఇది వ్యవహరించింది. జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ నుంచి ట్రంప్ వరకు ప్రతి అధ్యక్షుడికి ఈ పాత విమానమే సేవలందించింది. అధునాతన విమానం కాకపోయినా సౌకర్యవంతంగా ఉండేదని అమెరికా ప్రొటోకాల్ చీఫ్ మోనికా క్రౌలీ తెలిపారు. ప్రస్తుతం దీని ప్రస్థానం ముగిసింది. యూఎస్ వైమానిక దళం ఆర్డర్ చేసిన రెండు కొత్త బోయింగ్-747 విమానాలు అందేవరకు.. ఖతార్ నుంచి గిఫ్ట్‌గా వచ్చిన ఈ విమానాన్నే ట్రంప్ ప్రయాణాలకు వినియోగించనున్నారు.

# మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండ్ టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకీ సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# మూసీ నిర్వాసితులకు ముందు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. వర్గపోరు కారణంగానే ప్రాంతీయ పార్టీలు చీలిపోతున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని స్కూళ్లలోనే పుస్తకాలు, యూనిఫాంలు ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు లేని బడులు లెక్కలేనన్ని ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఎలా ఉందో రేవంత్‌రెడ్డి చూడాలి. ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయి? కేంద్రీయ విద్యాలయాలకు ఉన్న ఆదర ణ ప్రభుత్వ బడులకు ఎందుకు లేదు? బ్జడెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి. ఉస్మాని యా వర్సిటీకి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామన్నారు. కానీ.. వర్సిటీల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. టీచర్లు, ప్రొఫెసర్లు హక్కుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు.

# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మంత్రి వివరించారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నందున వాటిని నివారించాలన్నారు. శాఖలోని ప్రతి అధికారి మరియు సిబ్బంది వాటి నివారణకు కృషి చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ సమావేశంలో పాల్గొని, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు తమ అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలు ఎన్. మోతి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారులు , జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, అలాగే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు మర్రిపల్లి చందన, బండి అపర్ణ గారు, కంచర్ల వందన గౌడ్ గారు, ప్రేమలత అగర్వాల్, గోగుల సరిత బుర్కా వచన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత విద్య, వైద్యమే టీఆర్ఎస్ లక్ష్యం: కవిత

(మొదటి పేజీ తరువాయి)

జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని కార్యకర్తలతో కలిసి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పాలనను ఎండగడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతుందని, మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలు చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించాలనేదే తమ పార్టీ అత్యున్నత సంకల్పమని ఆమె పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డగా తనను రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించి, ఆదరించాలని కవిత కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## కాలనీ సమస్యలను పరిష్కరించండి

### శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డిసికి వినతి పత్రం



**నాగారం,జూన్ 20(జనంవార్త) :** కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు.నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామనగర్ కాలనీ, చండీశ్వర్ నగర్ కాలనీలలో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీ తదితర సమస్యలను ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఆమె సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగహరి బాబు,మాజీ ఉపసర్పంచ్ పరిగే మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, చిరశేఖర్,కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఆశిష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

### మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు

## త్వరలో ఎన్నికలు

- సమావేశంలో ప్రకటించిన కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, జూన్ 20 (జనం వార్త ) :** మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం కాలనీ సాధారణ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు కోసం మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు త్వరలో ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. కమిటీ నిర్ణయానికి కాలనీ సభ్యులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల తేదీ, ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల పూర్తి వివరాలను 24 గంటలలో ప్రకటిస్తామని మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం వెల్లడించింది. కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నికలను నిర్వహించేందుకు సమావేశంలో పాల్గొన్న సభ్యుల ందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సభ్యులు సూచించారు. కాలనీ అభివృద్ధి కోసం సభ్యులందరూ ఇదే విధంగా సహకరించాలని కార్యవర్గం సభ్యులను కోరారు.

### ఆల్విన్ కాలనీలో బిఎల్ఓ లకు

## శిక్షణ శిబిరం



**కూకట్ పల్లి, జూన్ 20, ( జనం వార్త ) :** ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధి అడ్డగుట్టలో బిఎల్ఓ లకు ఎస్ఐఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని సర్కిల్ అధికారులు శనివారం నిర్వహించారు.
ఈ శిక్షణ కార్యక్రమానికి శేరి లింగంపల్లి జోనల్ కమిషనర్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నారాయణ అమిత్ హాజరయ్యారు. జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై అధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఓటర్ ధ్రువీకరణలో ఖచ్చితత్వం, ఓటర్ ధ్రువీకరణ తొలగింపు, చేర్చుట గురించి సమర్థవంతమైన నిర్వహణ క్షేత్రస్థాయి సమన్వయంతో నిర్వహించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఎన్నికల జాబితా ప్రక్రియను బలోపేతం చేయడంపై బిఎల్ ఓ లు ప్రధానంగా దృష్టి సారించా లన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, సర్కిల్ ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మరసం ముఖానికి అప్లయ్ చేయడం మంచిదికాదట, ఎందుకో వివరంగా చెప్పిన చర్మ డాక్టర్



ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతి చర్మ సంరక్షణ చిట్కా మనకు మేలు చేయకపోగా కొన్ని సార్లు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రతి ఇంట్లో సులభంగా దొరికే నిమ్మరసం, బేకి ంగ్ సోడాలను సహజమైన రెమిడీస్ అనుకుని ముఖానికి రాసే వాళ్లు చాలా మంది ఉన్నారు. అయితే మెరిసే చర్మం కోసం అప్లయ్ చేసే వంటగది ప్రయోగాలు చర్మ రక్షణ పొరను పూర్తిగా దెబ్బతీస్తాయట. దీనికి ప్రధాన కారణం మన చర్మానికి ఉండే సహజమైన జూఎ సమత్యులను ఈ పదార్థాలు పూర్తి మార్చివే యడమే. ఆన్‌లైన్‌లో బాగా ప్రాచుర్యం పొందిన కొన్ని చర్మ సంరక్షణ చిట్కాలు మంచివి కాకపోగా అత్యంత హానికరమైనవి కూడా. వాటిలో చాలా ప్రమాదకరమైన రెండు వస్తువులు దాదాపు ప్రతి ఒక్కరి వంటిగదిలోనూ కనిపిస్తాయి. అవే నిమ్మరసం, బేకింగ్ సోడా. ముఖంపై నల్లటి మచ్చల నుంచి మొటిమల వరకు అన్నింటికీ ఇవి చౌకైన సహజసిద్ధమైన పరిష్కారాలంటూ నెట్టింట విపరీతంగా ప్రచారం సాగుతోంది.అయితే ప్రజలు ఆశించిన మెరుపు మాత్రం వారి ముఖాల్లో అస్సలు కనిపించదు. ఇవి చర్మానికి ఎందుకు హాని చేస్తాయో అర్థం కావాలంటే మొదట మన చర్మం యొక్క జూఎ స్థాయి అసలు ఏం చేస్తుందో తెలుసుకోవడం చాలా అవసరమని డాక్టర్ నిషిత రంకా – కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ పేర్కొన్నారు.

### కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే

# విజయం సాధ్యం

**: బండి రమేష్**

- సమాజంలో మనిషికి విద్యతోనే మంచి గుర్తింపు :బండి రమేష్





**కూకట్ పల్లి, జూన్ 20,( జనం వార్త ):** సమాజంలో ప్రతి మనిషికి విద్యతోనే మంచి గుర్తింపు సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు. బాలానగర్ బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే విజయం లభిస్తుందన్నారు. ప్రతి మనిషికి విద్య తోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులందరూ విజయమే లక్ష్యంగా పోటీపడి చదవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. రూ.30 వేలకోట్ల రూపాయలను విద్యాశాఖకు కేటాయించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మరోసారి నిరూపిం చిందన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేణుక, స్ఫూర్తి,విగ్నేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ రవి గౌడ్, సుధాకర్ రెడ్డి, నరసింహులు, రాజేష్, గోపాల్ చౌదరి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## తేనె అల్లం తులసి దగ్గును తగ్గించడంలో ఎంత వరకు ఉపయోగపడతాయి, ఇందులో వాస్తవమెంత?

ప్రస్తుతం మారుతున్న వాతావరణం, కాలుష్యం కారణంగా చాలా మందిని వేధించే ప్రధాన సమస్య దగ్గు. మార్కెట్‌లో దొరికే కెమికల్ దగ్గు సిరప్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయనే భయంతో చాలా మంది ఈజీగా అందుబాటులో ఉండే సహజ నివారణల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఇవి సాధారణ దగ్గు, జలుబు ప్రారంభ దశలో ఉన్నప్పుడు మాత్రమే చక్కటి ఉపశమనాన్ని ఇవ్వగలవు. అంతేకానీ అవి తీవ్రరూపం దాల్చినప్పుడు ఇవి డాక్టర్లు సూచించే మందులకు ప్రత్యామ్నాయం కావు.దగ్గు తగ్గడానికి మెడిసిన్స్ కంటే ఇంటి చిట్కాలనే చాలా మంది ఇష్టపడతారు. ఎందుకంటే ఇవి మనకు చాలా సులభంగా అందుబాటులో ఉంటాయి. అంతే కాకుండా దగ్గు సిరప్‌లను ఎక్కువగా వాడటం వల్ల దుష్ప్రభావాలు కలగడమే కాకుండా కొన్ని సార్లు అలర్జీల వల్ల దగ్గు మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. అందుకే చాలా మంది తేనె, అల్లం, తులసి వంటి సులభంగా అందుబాటులో ఉండే సహజ నివారణాలను ఇష్టపడతారు.అయితే వీటిని సరైన పద్ధతిలో ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే వీటిని అతిగా తీసుకోకుండా జాగ్రత్తపడటం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే వీటిని అధికంగా సేవించడం వల్ల దుష్ప్రభావాలు తలెత్తే అవకాశం ఉంది. తేనె, అల్లం, తులసి సిరప్‌ల ప్రభావం కూడా వాటి నాణ్యత, తీసుకునే సమయం, వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.దగ్గు కలిగించే అసౌకర్యాన్ని తగ్గంచుకోవడానికి తేనె, అల్లం, తులసి ఆధారిత దగ్గు సిరప్‌లు దగ్గును తగ్గించడంలో సహాయపడతాయట. సాధారణ దగ్గు నివారణలతో పోలిస్తే ఈ సహజ నివారణలు చాలా సులభంగా,



తక్కువ ఖర్చుతోనే లభిస్తాయి.యూరోపియర్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం తేనె ఆధారిత సిరప్‌లలో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయట. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడతాయట. అధ్యయనం ప్రకారం అల్లంలో గొంతుకు హాయిని కలిగించే గుణాలు ఉండటం వల్ల ఇది గొంతు నొప్పి నివారణకు ఎంతో మేలు చేస్తుంది. అల్లంలో ఉండే జింజెరాల్ వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ సమ్మేళనాలు గొంతునొప్పి లేదా దగ్గు నుంచి తక్షణ ఉపశమనం కోరుకునే వారికి దీనిని ఒక బెస్ట్ ఆప్షన్‌గా మారుస్తాయి. సిరప్ రూపంలో సేకరించిన అల్లంలోని గుణాలు కఫాన్ని కరిగించడానికి, గొంతు నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి.ఐజేబీసీఎఫ్ అధ్యయనం ప్రకారం దగ్గును తగ్గించడంలో తేనె ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టమవుతోంది. తేనెను అల్లంతో కలిపి తీసుకున్నప్పుడు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారిలో సాధారణంగా కనిపించే గొంతు అసౌకర్యాన్ని మంటను ఇది సులభంగా తగ్గిస్తుంది. తేనె నేచురల్ దగ్గు నివారణిగా అద్భుతంగా పనిచేస్తుందట .?జుదీజూవీ అధ్యయనం ప్రకారం తులసి ఆధారిత దగ్గు సిరప్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయని ఇవి శ్వాసకోశ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నొక్కి చెప్పింది. అయితే ఒకవేళ తులసి గొంతులో మరింత పొడిబారే గుణాన్ని ప్రేరేపిస్తే దాని వల్ల గొంతు పొడిబారే అవకాశం కూడా ఉంది. అయినప్పటికీ ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో తులసి అద్భుతంగా పనిచేస్తుం దట.ఇవి సాధారణ దగ్గు, కాలానుగుణంగా వచ్చే జలుబుకు మాత్రమే ఉపయోగపడతాయి. అన్నీ రకాల వ్యాధులకు సంపూర్ణ వ్యాధులకు సంపూర్ణ నివారణ కాదు. ఎందుకంటే తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల చికిత్స కోసం వైద్య నిపుణుల సలహా ఎంతో అవసరం.తీవ్రమైన దగ్గు, ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, బ్యాక్టీరియా సంబంధిత అనారోగ్యం ఉన్నప్పుడు, వారం రోజులకుపైగా తగ్గకుండా దీర్ఘకాలిక దగ్గు ఉన్నప్పుడు సహజ నివారణలు ఉపశమనం కలిగించలేదు. ఈ సమయంలో తప్పనిసరిగా డాక్టర్ల సలహా తీసుకోవాలి.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు కరించడం లేదు.

## క్రమం తప్పకుండా యోగా చేస్తే శుక్రకణాల నాణ్యత పెరుగుతుందట, మీ స్టడీలో కీలక విషయాలు!

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 15 శాతానికి పైగా జంటలు సంతానలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందులో సగం కేసులలో పురుషులలోని లోపాలే కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, లైఫ్‌స్టైల్ మార్పులు (ముఖ్యంగా యోగా) పురుషుల పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తాయనేదానికి ఈ అధ్యయనం ఒక బలమైన నిదర్శనంగా నిలిచింది.
దేశవ్యాప్తంగా చాలా మంది పురుషులు తక్కువ స్పెర్మ్ కౌంట్‌తో బాధపడుతున్నారు. అంతేకాకుండా వారి శుక్రకణాల నాణ్యత కూడా తగ్గిపోతుంది. ఇది వారి సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో దంపతులు పిల్లలను కనే ఆనందానికి దూరమవుతున్నారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఊ××మీూ) పరిశోధకులు జరిపిన ఒక తాజా అధ్యయనం ప్రకారం.. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల పురుషులలో శుక్రకణాల నాణ్యత పెరుగుతుందని, అలాగే వంధ్యత్వానికి (ఇన్‌ఫెర్టిలిటీ) కారణమయ్యే ఆక్సిడేటివ్ స్ట్రెస్, డీఎన్ఏ (ఐచీూ) దెబ్బతినడం వంటి సమస్యలు తగ్గుతాయని తేలింది. జూన్ 21న రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందే ఈ పరిశోధన వివరాలు 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ యోగా'లో ప్రచురితమయ్యాయి.ూ××మీూ అనాటమీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రీమా దాదా, డాక్టర్ ప్రభాకర్ తివారీ, డాక్టర్ రాజీవ్ కుమార్, అంజలి యాదవ్‌ల బృందం ఈ పరిశోధనను చేపట్టింది.?పాల్గొన్నవారు: 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న 78 మంది పురుషులపై ఈ అధ్యయనం ప్రారంభించగా, వారిలో 42 మంది 12 వారాల పాటు ఈ యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.యోగా షెడ్యూల్: రోజుకు ఒక గంట చొప్పున, వారానికి ఐదు రోజులు.. ఆసనాలు, ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు), ధ్యానం (మెడిటేషన్), రిలాక్సేషన్ పద్ధతులను వీరు పాటించారు.డాక్టర్ రీమా దాదా గారి వివరణ ప్రకారం ఆధునిక కాలంలో మగవారిలో కారణం తెలియని వంధ్యత్వం పెరిగిపోవడానికి కొన్ని అంశాలు కారణమవుతాయి.అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం.ధూమపానం, మద్యపానం.మితిమీరిన మానసిక



ఒత్తిడి, కాలుష్యం.ఆహారం, నీటి ద్వారా శరీరంలోకి చేరే 'మైక్రో–నానో ప్లాస్టిక్స్'.ఆలస్యంగా వివాహం చేసుకోవడం, ఆలస్యంగా పిల్లల్ని కనాలని అనుకోవడం.దుష్ప్రభావం: ఈ కారణాల వల్ల కణాల్లోని మైటోకాండ్రియా దెబ్బతింటుంది. ఇది 'ఆక్సిడేటివ్ స్ట్రెస్'కు దారితీసి.. శుక్రకణాల ఐచీూను దెబ్బతీస్తుంది. టెలోమియర్‌లను తగ్గిస్తుంది. దీనివల్ల సంతానలేమి మాత్రమే కాకుండా, పదే పదే గర్భస్రావాలు జరగడం, పుట్టబోయే పిల్లల్లో జన్యుపరమైన లోపాలు, క్యాన్సర్లు, మానసిక రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉంది.12 వారాల యోగా శిక్షణ తర్వాత పురుషుల్లో అద్భుతమైన మార్పులు కనిపించాయి.?శుక్రకణాల పనితీరు మెరుగైంది. స్పెర్మ్ కౌంట్, కదలిక పెరిగాయి.ఆక్సీకరణ ఒత్తిడి, డీఎన్ఏ దెబ్బతినే రేటు గణనీయంగా తగ్గింది.అయితే, ఐచీూ నాణ్యతలో పూర్తి స్థాయి మార్పు రావడానికి కనీసం ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా యోగా చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి యోగా అంతర్గతంగా ఎలా సాయపడుతుందో పరిశోధకులు వివరించారు.
స్ట్రెస్ హార్మోన్ల తగ్గింపు: యోగా వల్ల శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ వంటి హార్మోన్లు తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుంది.రక్తప్రసరణ మెరుగుపడటం: ప్రత్యేక ఆసనాల వల్ల పునరుత్పత్తి అవయవాలకు రక్తప్రసరణ బాగా పెరుగుతుంది.
యాంటీఆక్సిడెంట్ రక్షణ: శరీరం స్వయంగా హానికరమైన ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడే శక్తిని పెంచుకుంటుంది.
కణాల ఆరోగ్యం: మైటోకాండ్రియా సమర్థతను పెంచి కణాల వయసును తగ్గించే టెలోమిరేస్ ఎంజైమ్ స్థాయిల్ని మెరుగుపరుస్తుంది.వంధ్యత్వానికి కేవలం ఖరీదైన మందులు, ల్యాబ్ ట్రీట్‌మెంట్‌లు మాత్రమే కాకుండా.. ఖర్చు లేని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని 'యోగా'ను ఒక అదనపు చికిత్సగా వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. ఇది దంపతుల్లో సంతాన లేమి భారాన్ని తగ్గించడమే కాకుండా, ఆరోగ్యకరమైన తర్వాతి తరానికి పునాది వేస్తుంది.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు ప్రభుత్వం వచ్చింది కేటీఆర్



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్‌రాష్ట్ర ప్రభుత్వం పంటలు రైతుల నుంచి కోటాకు మించి కొను గోలు చేయబోమన్న నిర్ణయంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండి పడ్డారు. బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమా వేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పండిన ప్రతి గింజ కూడా కొన్నదని.. పంటలు కొనబోమని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకునే దాకా పోరాటం చేస్తామనన్నారు. 15 రోజుల కింద ప్రతి గింజ కొంటానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు. ఇక రైతన్నల పంటలు కొనబోమని క్యాబినెట్ సమావేశం పెట్టి మరి నిర్ణయం తీసుకు న్నారు. ఇకపై కేంద్రం నిర్ణయించిన నెలకే కొంటాము కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు అద నంగా కొనబోదని చెప్పిందన్నారు. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ రైతన్న దగ్గరికి ప్రతి గ్రామానికి తీసుకుపోవాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చా రు.మంత్రు లంతా ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం పెట్టుకొని రైతన్నలకు శాపం లాంటి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇకపైన తెలంగా ణలో పంటలు కొనబోమని రేవంత్ రెడ్డి తీసు కున్న నిర్ణయం మొత్తం రైతాంగానికి శాపంగా మారబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రభుత్వం ఇక్కడి నుంచి గింజలు కొనదట, వడ్లు కొనదట. రైతులు పండించే జొన్నలు, శనగలు కూడా కొనదట. మోదీ ప్రభుత్వం ఎంత కొనమంటే అంతే కొంటా రట. అంటే ఎకరానికి 40 క్వింటాళ్ల వడ్లు పండించినా, రేపు మోదీ ప్రభుత్వం కోటా 10 క్వింటాళ్లే అని చెబితే, అంతే కొనుగోలు చేస్తారట.

**కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి..**

మిగిలిన 30 క్వింటాళ్లు బయట అమ్ముకోవాల్సి వస్తుంది. నిన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదే. నేను రైతులకు ఒకటే పిలుపు ఇస్తున్నాను.. అధికారులపై కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. మీరు ప్రకటించిన బోనస్ ఎక్కడ పోయిందని అడగాలి. మీరు హామీ ఇచ్చిన కొనుగోలు కేంద్రాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలి.మీ ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.రైతుల పంటలు కొనబోమన్న రేవంత్ రెడ్డిని మేము వదిలిపెట్టమని హెచ్చరించారు. 15 రోజుల క్రితం నువ్వే కదా 'చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం' అని చెప్పింది. ఈరోజు ఏమైంది.. 'మోదీ మెడలు వంచుతా, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా' అని గొప్పలు చెప్పావు. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నావు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. ఆదిలాబాద్‌లో కూడా బీజేపీ ఎంపీ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, ఈ 16 మంది ఎంపీలకు కూడా అంతే బాధ్యత ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మోదీ ప్రభుత్వం "మేము వడ్లు కొనము" అని చెప్పినప్పుడు, మొత్తం మంత్రివర్గంతో కలిసి మేమంతా ఢిల్లీకి వెళ్లామన్నారు. కేసీఆర్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరం ధర్నా చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, వడ్లు కొనుగోలు చేసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

# శిల్పారామాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దు
## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**మహబూబ్ నగర్ :** బీఆర్‌ఎస్ హయాంలో హైదరాబాద్‌కు దీటుగా శిల్పారామాన్ని( నిర్మాణం చేశామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శిల్పారామాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వ వద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శిల్పారామాన్ని బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులతో పాటు చేనేత కార్మికులకు తక్కువ ధరతో ఇవ్వాలని శిల్పారామాన్ని నిర్మాణం చేమమని వెల్లడించారు.మధ్యతరగతి ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లు తక్కువ ధరతో ఇవ్వాలని కన్వెన్షన్ హాల్ నిర్మాణం, చిన్న పిల్లల పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పనులు ఎందుకు నిలిచిపోయాయో మంత్రి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శిల్పారామం టూరిజం ప్రాపర్టీ కానప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ప్రైవేట్ వ్యక్తులకు ఎలా లీజ్‌కు ఇస్తారని ప్రశ్నించారు.చెరువు కట్టల మీద ముడా నిధులతో షాపుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. రెవెన్యూ యాక్ట్ కింద అధికారుల నుంచి రికవరీ చేయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు నిర్వహణ చేయడానికి సాధ్యం కాకుంటే మహిళా సంఘాలకు, కుల వృత్తుల వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు జ్యోతి, సత్యం, నవకాంత్, ఈశ్వరయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు జహంగీర్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, సాయిలు, క్రాంతి తదితరులు ఉన్నారు.

# ప్రతి గింజను కొనేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని బీఆర్‌ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యస్ రాజేందర్ రెడ్డి అన్నారు. పండించిన ప్రతి గింజను కొనేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వెల్లడించారు.శనివారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరి, మొక్కజొన్న, పప్పులు, నువ్వులు, చిరుధాన్యాలు సహా అన్ని పంటలకు సరైన ధర ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌ఎస్ పార్టీ రైతులతో కలిసి ఉద్యమం చేస్తుందని స్పష్టం చేశారు. పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటలు పండించి ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరొందిన తెలంగాణ రైతాంగం, ప్రస్తుతం కరెంట్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు.

# ఇసుక మాఫియా బెదిరింపులపై బీఆర్‌ఎస్ నాయకుల ఫిర్యాదు



**మాగనూరు :** అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే అంతుచూస్తామని బెదిరించిన ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ నాయకులు కృష్ణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ యువ నాయకులు శివరాజ్ పటేల్ మీడియా తో మాట్లాడుతూ కృష్ణా మండలంలోని గురుజాల్, వాసునగర్, టైరోడ్ మూడుమాల్ సమీపంలోని కృష్ణానదిలో రాత్రి వేళల్లో అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలింపు నిత్యం జోరుగా కొనసాగుతుందని ఆరోపి ంచారు.పోలీస్, రెవెన్యూ అధికారుల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఓ మంత్రి అండదండలతో నిత్యం 50 నుంచి 100 టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక కర్ణాటకకు తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుకను అడ్డుకున్న వారిని ఇసుక మాఫియా బెదిరించడంతో పాటు భౌతికదాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. బెదిరిం పులకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేశామని శివరాజ్ పటేల్ వెల్లడించారు.

# ప్రియుడితో ఏకాంతంగా ఉన్నప్పుడు ఏడుస్తున్నాడని రెండేళ్ల కొడుకును చంపేసిన తల్లి



**సిద్దిపేట:** జిల్లాలో దారుణం జరిగింది. ప్రియుడితో ఏకాంతంగా గడిపేందుకు అడ్డొస్తున్నాడని రెండేళ్ల కొడుకునే ఓ కన్నతల్లి హత్యచేసింది. ఫిట్స్ వచ్చి చనిపోయాడని అందర్నీ నమ్మించింది. కానీ తండ్రికి అనుమానం రావడంతో 20 రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చిం ది.వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్. భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో అక్రర సంబంధం పెట్టుకుంది. భర్త లేని సమయంలో ప్రియు డిని ఇంటికి పిలుచుకునేది. ఇలా వాళ్లిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో బాబు తరచూ ఏడుస్తుండటంతో నవీన్ చిరాకు పడ్డా డు. ఈ క్రమంలోనే నీ కొడుకు నాకు నచ్చ లేదు.. వాడిని చంపేద్దామని జ్యోతితో చెప్పా డు. అందుకు జ్యోతి కూడా ఓకే చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఏడుస్తున్న బాబును.. క్రూరంగా నేలకేసి కొట్టి చంపారు.బాబు చనిపోయిన తర్వాత నాటకమాడిన జ్యోతి.. భర్త స్వామి ఇంటికి రాగానే అక స్మత్తుగా ఫిట్స్ వచ్చి బాబు చనిపోయాడని ఏడ్చింది. భార్య మాటలు నమ్మిన స్వామి.. నిజమేనని భావించి.. అదే రోజు రాత్రి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్ తీసుకెళ్లి ఖననం చేశాడు. కానీ కొద్ది రోజుల తర్వాత భార్య ప్రవర్తనలో తేడా రావడంతో స్వామికి అనుమానం మొదలైంది. పైగా ఇంట్లో రక్తపు మరకలు కనబడటంతో అది కాస్త బలపడింది.

దీంతో తన కొడుకు మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారించగా.. జ్యోతి నేరం అంగీకరించింది. .

# కాంగ్రెస్ ప్రకటనను నిరసిస్తూ బీఆర్‌ఎస్ రాస్తారోకో



**జయశంకర్ భూపాలపల్లి :** కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే ధాన్యం కొనుగోలుచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని నిరసిస్తూ భూపాలపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో , ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఎలాంటి ఆంక్షలు లేకుండా, కేంద్రం తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎరువుల యాప్‌ను పక్కనపెట్టి నేరుగా రైతులకు ఎరువులు అందించాలన్నారు. ఇప్ప టి వరకు వర్షాలు లేకపోవడంతో ఆం దోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం సూచించిన పంటలే వేయాలని చెప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

# కట్లపాముతో పరాచకాలు
## బొటనవేలిపై కాటేయడంతో మృతి



**హైదరాబాద్ :** స్నేహితులను భయపెట్టాలని ఓ వ్యక్తి చేసిన పిచ్చి పని అతని ప్రాణాలను బలితీసుకుంది. ఫామ్‌హౌస్‌లో కనిపించిన కట్లపాము పిల్లను చేతిలో తీసుకుని పరచకాలు ఆడటంతో.. అది కాటువేసింది. దీంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన నవాబ్ జయ్యద్ ఖుమైద్ మొహిద్దీన్ (30) ఒక వ్యాపారవేత్త. తన స్నేహితులతో కలిసి ఇటీవల మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. వారితో సరదాగా గడుపుతున్న సమయంలో అక్కడకు ఒక కట్లపాము పిల్ల వచ్చింది. దాన్ని చూడగానే నవాబ్ దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు. ఆ పాముతో తన స్నేహితును భయపెట్టాలని అనుకున్నాడు. ఆ కట్ల పాముతో ఆటలు ఆడుతూ స్నేహితులను భయపెట్టబోయాడు. కానీ ఇంతలో కుడి చేతి బొటనవేలుపై కాటేసింది.చిన్న పాము కదా.. పెద్దగా ప్రమాదం ఉండదని వాబ్ లైట్ తీసుకున్నాడు. స్నేహితుల ముందు నవ్వుకుంటూ.. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, చికిత్స అవసరం లేదని స్నేహితులతో చెప్పుకొచ్చాడు. కానీ చిన్నదైనా, పెద్దదైనా కట్లపాము విషం అత్యంత ప్రమాదకరమేని అతను తెలుసుకోలేకపోయాడు. ఇంకేముంది.. కొద్దిసేపట్లోనే కట్ల పాము విషం నవాబ్ శరీరంపై ప్రభావం చూపడం మొదలుపెట్టింది. ముందుగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. క్రమంగా ఆరోగ్యం కూడా క్షీణించింది. దీంతో ఆందోళన చెందిన స్నేహితులు నవాబ్‌ను వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే విషం శరీరం మొత్తం పాకడంతో నవాబ్ కన్నుమూశాడు. కాగా, దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

# ఇది ప్రజా పాలన కాదు ప్రజలను హింసించే పాలన రేవంత్ సర్కార్ వైఫల్యాలపై కేపీ వివేకానంద ఫైర్



**కుత్బుల్లాపూర్, జూన్ 20:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను నానాయాతన పెడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది పేరుకే ప్రజాపాలన.. వాస్తవానికి ప్రజలను హింసించే పాలనగా సాగుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.కసీఆర్ పాలన స్వర్ణయుగం- రేవంత్ పాలన నరక ప్రాయంపదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని కేపీ వివేకానంద తెలిపారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకున్నారని కొనియాడారు. సకాలంలో విత్తనాలు, యూరియా అందించడమే కాకుండా, సమయానికి 'రైతు బంధు' డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి, పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతకు బంగారు బాట వేశారని పేర్కొన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి రాక్షస పరిపాలనలో రైతులంతా హింసను అనుభవిస్తున్నారని, రైతులకు నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి విత్తనాలు లేవు, యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తూ యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పేరు మార్చి రైతు భరోసా అని పెట్టారని.. కానీ అది భరోసా కాదు.. రైతు మోసం అని అన్నారు. రైతు భరోసా కింద ఒక్క రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు.

# రైతాంగాన్ని వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** రైతాంగాన్ని అన్ని రకాలుగా వంచించిన కాంగ్రెస్ సర్కార్ కు పాలించే అర్హత లేదని బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి , గంగుల కమలాకర్ , ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రైతు డిక్లరేషన్ ను రాహుల్ గాంధీ జన్మదినం రోజున ఉరి వేశారని ఆరోపించారు.వడ్లు కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు.2020 లో బీఆర్‌ఎస్ గరిష్టంగా 92 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశామని వెల్లడించారు. యూరియా పై ఆంక్షలు పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయింది. ఇప్పుడు పంట మార్పిడి ఎలా చేస్తారని ప్రశ్నించారు.యాసింగి ధాన్యానికి ఇంత వరకు బోనస్ ఇవ్వలేదు.ఇప్పుడేమో 7 రకాల వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటు న్నారని వివరించారు. ఎక్కువ దిగుబడి వచ్చే సాగుబడిని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన కొత్త రకం వడ్లకు ఎకరానికి 10 క్వింటాల్ ధ్యానం తక్కువగా వస్తుందని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వడిసి పట్టుకోవాలని కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని అనుకున్నారని వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి 95 శాతం పూర్తి అయింది.

# "రాత్రి ఇద్దరం వైన్ తాగాం ఉదయం లేచే సరికి అంతా జరిగిపోయింది" రాధా గాయత్రి భర్త శ్రీచరణ్

**విజయనగరం:** తన భార్య రాధా గాయత్రి మరణానికి తనకు ఎలాంటి సంబంధం లేదని.. పోస్టుమార్టం నివేదికలో అన్ని నిజాలు తెలుస్తాయని అన్నారు. తామిద్దరం ఇష్టపడి పెళ్లి చేసుకున్నామని.. ఒకరిపై ఒకరికి ఇష్టం లేకుంటే, విబేధాలు ఉంటే ముస్సోరి ఎలా వెళ్తామని ప్రశ్నించారు. రాధా గాయత్రి తల్లిదండ్రులు కుమార్తెను కోల్పోయిన బాధలో ఏవేవో మాట్లాడుతున్నారని.. వారు తనకు తల్లిదండ్రులతో సమానమని అన్నారు. భర్తగా బాధ్యత ప్రకారం మరణానంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు సింహాచలం వచ్చినట్లు తెలిపారు. తప్పు చేస్తే తాను ఎందుకు ఇక్కడ ఉంటానని అన్నారు. ఘటన జరిగిన రోజు రాత్రి ఇద్దరం కలిసి వైన్ తాగామన్న శ్రీచరణ్.. ప్యాకేజీలో భాగంగా హోటల్ సిబ్బంది వైన్ అందించినట్లు తెలిపారు. తెల్లారి లేచి చూసే సరికే అంతా జరిగిపోయిందని అన్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాత నిజాలు తెలుస్తాయని,అప్పటి వరకు తానేమీ మాట్లాడదలు చుకోలేదన్నారు శ్రీచరణ్.టెకీ రాధా గాయత్రి మిస్టరీ డెత్.. భర్త సైకో అంటూ తల్లిదండ్రులు




ఆరోపణలుమరోవైపు విజయనగరం జిల్లాలోని మామిడిపల్లికి చెందిన రాధా గాయత్రికి 2015 నవంబర్ నెలలో విశాఖపట్నానికి చెందిన శ్రీచరణ్‌తో వివాహం జరిగింది. దంపతులు ఇద్దరూ కలిసి ఇటీవల విహార యాత్ర కోసం ఉత్తరాఖండ్‌లోని డెహ్రా డూన్ వెళ్లారు. అక్కడ హోటల్ గదిలో ఆమె విగత జీవిగా కనిపించడం సంచలనం రేపిం ది. అయితే రాధా గాయత్రి మరణానికి తమ అల్లుడే కారణమని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శ్రీచరణ్ సైకో అని తమ కుమార్తెనుబలి తీసుకున్నాడని వాపోతున్నారు. నిత్యం వేధింపులు, మానసిక ఒత్తిడితోనే తమ కుమార్తె చనిపోయిందంటున్నారు.

# మరికొన్ని గంటల్లో వర్షాలు ఆరెంజ్ అలర్ట్ జారీ

**ఆంధ్రప్రదేశ్:** ప్రజలకు ముఖ్య గమనిక. మరికొన్ని గంటలలో ఏపీలోని పలు ప్రాంతాలలో పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వచ్చే మూడు గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ,చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు విదర్భ,ఛత్తీస్‌గఢ్ మీదుగా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వరకు ద్రోణి కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం రోజున రాయలసీమ జిల్లాలలో చెదురు మదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే బాపట్ల, నెల్లూరు జిల్లాలలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగిలిన జిల్లాలలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలకు ఆస్కారం ఉందని అంచనా వేసింది. బలమైన ఈదు




రుగాలులు వీచే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.
మరోవైపు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. అయినప్పటికీ వాతావరణం మాత్రం ఇంకా చల్లబడటం లేదు. పగటి పూట ఉష్ణోగ్రతలు, ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నుంచి వాతావరణంలో మార్పులు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయని.. తెలంగాణలోనూ పలు జిలాల్లలో వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం ఒక్కో రైతుకు రూ.26 వేలు తెరపైకి కొత్త డిమాండ్

**ఆంధ్రప్రదేశ్:** కంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని.. అధికారంలోకి వచ్చాక ఈ విషయంలో మడతపేచీ పెట్టారని షర్మిల విమర్శించారు. తామే ప్రతి రైతుకు 20 వేలు ఇస్తామని, కేంద్రం ఇచ్చేది బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం రైతులకు చేసిన తీరని అన్యాయమని మండిపడ్డారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే., పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 6 వేలను జత చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి రైతుకి 20 వేలు ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు సైతం అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని.. లేని పక్షంలో ఇచ్చిన మాట తప్పినందుకు రైతులకు క్షమాపణలు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు."అన్నదాత సుఖీభవ కాదు దుఃఖిభవ. మూడో ఏడాది సైతం రైతులకు మోసమే.పెట్టుబడి సాయాన్ని చంద్రబాబు మొక్కుబడి చేశారు. రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నా





మని అరకొర విధింపులతో మమ అనిపిస్తున్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అర్హత కలిగిన రైతన్నలు ఉంటే, ఈ ఏడాది సైతం ఇస్తున్నది కేవలం 46.86 లక్షల మందికే. ముచ్చటగా 30 లక్షల మంది రైతులకు మళ్లీ ఎగనామమే. తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో సంవత్సరం రైతులకు కత్తెరేశారు. మూడో యేడు పథకాన్ని నామమాత్రం చేశారు. సుఖీభవను సగం సగం చేశారు." అని షర్మిల విమర్శించారు.కూటమి ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని ఎగ్గొట్టిందని.. మద్దతు ధరలకు మంగళం పాడిందని షర్మిల మండిపడ్డారు. పంట భీమాకి ధీమా లేకుండా చేశారని.. ఎరువులు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్డులు ఇస్తామని చెప్పి 30 లక్షల మంది కౌలు రైతులను కకావికలం చేశారన్న షర్మిల.. మండిపడ్డారు.

# కాకినాడ జ్ఞానేశ్వరి కేసు రెండేళ్ల చిన్నారి అదృశ్యం 2 వారాల గాలింపు జవాబు దొరకని చిక్కుముడులెన్నో

**కాకినాడ జిల్లా:** తుని మండలం సీహెచ్ అగ్రహారం గ్రామంలో రెండు వారాల కిందట కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి (జాహ్నవి) అదృశ్యం కేసులో మిస్టరీ వీడటం లేదు. చిన్నారి కనిపించకుండా పోయి రెండు వారాలు దాటుతున్నా.. పోలీసులు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నా.. గాలింపులో ఆధారాలు లభ్యం కావటం లేదు. చిన్నారిని ఎవరైనా ఎత్తుకెళ్లారా.. అడవి జంతువులు దాడి చేశాయా.. ప్రమాదవశాత్తూ ఎక్కడైనా పడిపోయిందా ఇలా వివిధ కోణాలలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.
400 మంది సిబ్బంది.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు.. దట్టమైన భూభాగాన్ని జల్లెడ పట్టే థర్మల్ డ్రోన్లు.. సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ టవర్ డేటా విశ్లేషణ.. అడవిలో రహస్యంగా అమర్చిన కెమెరా ట్రాప్‌లు, జంతువులను ఆకర్షించేందుకు మాంసంతో నింపిన బొమ్మలు.. లక్ష రూపాయల రివార్డు.. కాకినాడ జిల్లా సీహెచ్ అగ్రహారం గ్రామంలో కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి సుంకర జ్ఞానేశ్వరి ఆచూకీ కనిపెట్టేందుకు చేపట్టిన, చేపడుతున్న చర్యలివి. అయినా ఫలితం లేదు.గంటలు రోజులయ్యాయి.. రోజులు వారాలయ్యాయి.. పాప జాడ మాత్రం కానరావటం లేదు. జ్ఞానేశ్వరి అదృశ్యం, పాప ఆచూకీ కనిపెట్టేందుకు చేపట్టిన ఆపరేషన్.. ఇటీవలి కాలంలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద గాలింపు చర్యలలో ఒకటిగా మారింది.

**జూన్ 6న ఘటన..**




సుంకర గణేష్, భవాని దంపతులు సీహెచ్ అగ్రహారంలో ఉన్న 50 ఎకరాల పామాయిల్ తోటలో సంరక్షకులుగా పనిచేస్తున్నారు. జూన్ ఆరో తేదీ.. భవానీ వంట పనిలో, గణేష్ ఇతర పనుల్లో నిమగ్నమై ఉన్నారు. పాప జ్ఞానేశ్వరి భవానీ వద్ద ఉందని గణేష్.. గణేష్ వద్ద ఉందని భవానీ భావించారు. అయితే కొన్ని గంటల తర్వాత చిన్నారి కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అయితే అదే రోజు మధ్యాహ్నం, ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తి జ్ఞానేశ్వరిని కొండ సమీపంలో, పెంపుడు కుక్కతో పాటుగా చూశానని చెప్తున్నారు. చిన్నారి దగ్గరకు వెళ్లి ఇంటికి తీసు కురావడానికి ప్రయత్నిస్తే.. కుక్క తీవ్రంగా ప్రతిఘటించిందని తెలిపారు. ఆ తర్వాత అతను జ్ఞానేశ్వరి కుటుంబానికి ఆ విషయాన్ని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ తర్వాత నుంచి జ్ఞానేశ్వరి ఇంకెవరికీ కనిపించలేదు.పాప కనిపించకుండా పోయిందనే ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 40 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. వీరంతా చెరువులు, గుంటలు, ఆ చుట్టపక్కల ప్రాంతాలను జల్లెడ పట్టారు. అలాగే దట్టమైన అడవిలో దారి చూపేందుకు నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ నుంచి అటవీ శాఖ నిపుణులను రప్పించారు. థర్మల్-ఇమేజింగ్ డ్రోన్లతో రాత్రి వేళ ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. 38 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. 170కి పైగా ఫోన్ రికార్డులను విశ్లేషించారు, కానీ.. ప్రయోజనం లేకపోయింది.

# ముద్రగడ పద్మనాభానికి అస్వస్థత హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స

**హైదరాబాద్:** ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురయ్యారు.. ఆయనకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. ముద్రగడ కిడ్నీ సంబంధ సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. . ఆయనకు రెండు రోజులుగా వైద్యం అందిస్తున్నారు. ఆయన కోలుకుంటున్నారని.. పది రోజుల పాటూ విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు పద్మనాభం ఆరోగ్యం గురించి ఆందోళన అవసరం లేదని.. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కుటుంబ సభ్యులు తెలిపారు. ముద్రగడ గతేడాది కూడా అస్వస్థతకు గురికాగా హైదరాబాద్‌లో ట్రీట్మెంట్ తీసుకున్నారు.మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, వైఎస్సార్‌సీపీ ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైద రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన కిడ్నీ సంబంధమైన సమస్యతో బాధపడుతుండగా..



రెండు రోజులుగా డయాలసిస్ చేస్తున్నారు.. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలు స్తోంది. ముద్రగడ ఆరోగ్యంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరా తీసినట్లు సమా చారం. ముద్రగడ పద్మనాభం ఇటీవల శ్వాస సమస్యలు, యూరినరీ ఇన్‌ఫెక్షన్, ఇతర సమస్యలతో ఇబ్బందిపడ్డారు. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే ఆయన మళ్లీ అస్వస్థతకు గురికా వడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలుస్తోంది ముద్రగడ పద్మనాభం ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో ఆయన కోలుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు ఆయనకు 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారంటున్నారు. ముద్రగడ పద్మనాభం అనారోగ్య కారణాలతో రామచంద్రాపురంలో నిర్వహించే వైఎస్సార్‌సీపీ కాపు నేతల సమావేశానికి దూరంగా ఉంటారని చెబుతున్నారు. ముద్రగడ త్వరగా కోలుకోవాలని ఆయన అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆకాంక్షించారు.ముద్రగడ పద్మనాభం గతేడాది జులై నెలలో కూడా అస్వస్థతకు గుర య్యారు. ముందు ఆయనకు కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అయితే ఆయన షుగర్ లెవల్స్ పడిపోవడంతో ఆస్పత్రికి తరలించారు..అక్కడ ట్రీట్మెంట్ అందించారు.

# విజయవాడ సాయికృష్ణ కేసు స్వర్గపురి శ్మశాన వాటికకు వెళ్లిన పోలీసులు ఈ రెండు తేదీలు కీలకం కీలక అప్డేట్

**విజయవాడ:** విజయవాడలో మిస్టరీగా మారిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. రెండో రోజు కృష్ణలంక పోలీసు స్టేషన్లో ఏసీపీ దైవ ప్రసాద్ బృందం విచారణ చేపట్టింది. ఇవాళ విజయవాడ కృష్ణలంక స్వర్గపురి శ్మశాన వాటికలో పోలీసుల విచారణ చేపట్టారు. గత నెలలో జరిగిన గుర్తు తెలియని మృతదేహాలకు సంబంధించిన దహనాలపై పటమట సీఐ పవన్ కిషోర్ విచారణ చేశారు. స్వర్గపురి శ్మశానవాటికలో సిబ్బంది నుంచి వివరాలు ఆరా తీశారు. మే నెలకు సంబంధించి ఎన్ని మృతదేహాలను దహనం చేశారో అడిగి తెలుసుకున్నారు. మే నెల 24, 25 తేదీల్లో దహనం చేసిన అనాథ మృతదేహాల వివరాలను పోలీసులు సేకరించారు. స్వర్గపురిలో రికార్డ్స్ పరిశీలించారు.. మే 24, 25 తేదీల్లో నాలుగు అనాథ శవాలను దహనం సిబ్బంది చెబుతున్నారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో టాస్క్ ఫోర్స్ పోలీసులు, కృష్ణ లంక పోలీసుల



స్టేట్మెంట్ కీలకంగా మారింది. ఈ కేసుకు సంబంధించి కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు టాస్క్ ఫోర్స్ ఏసీపీ లతా కుమారి వచ్చారు. మార్కాపురం నుంచి సాయికృష్ణను తీసుకొచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేశారనే సమాచారంతో లతా కుమారిని విచారణకు పిలిచారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో లతా కుమారిని ఏసీపీ దైవ ప్రసాద్ బృందం ప్రశ్నించింది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి శనివారం తెల్లవారు జామున 3 గంటల వరకు ఏసీపీ దైవ ప్రసాద్ పలువురి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేశారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు ఆధారంగా 8 మందిని ప్రశ్నించారు. మరోవైపు ఏసీపీ దైవ ప్రసాద్ ఆధ్వర్యంలో మొదటి రోజు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి నుంచి వివరాలు సేకరించారు.అలాగే సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి సీఐ నాగరాజుపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేశారు. సీఐ నాగరాజు సాయికృష్ణను చంపేస్తానని.. ఫోటో, దండ రెడీ చేసుకోమని తనతో చెప్పారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ తనను తిట్టి బయటకు పొమ్మని బెదిరించారన్నారు. విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో సీఐ నాగరాజుపై బీఎన్ ఎస లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విజయలక్ష్మి సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

# అమరావతికి ఐదు గంటల్లో నేషనల్ హైవే నాలుగు లైన్లుగా అక్కడ మెయిన్ జంక్షన్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ ఉండేలా ప్లాన్ చేసింది. కేంద్రం సహకారంతో కొత్తగా రోడ్లకు సంబంధించి ప్రాజెక్టుల్ని తీసుకొచ్చే పనిలో ఉంది. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వెళ్లడానికి హైవేలు, రోడ్లకు సంబంధించిన ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేందుకు నేషనల్ హైవే-544జీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 624 కి.మీ.ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ విజయవాడ నుంచి బెంగళూరుతో కనెక్ట్ చేస్తోంది. విజయవా నుంచి నేషనల్ హైవే 16 మీదుగా వచ్చి ప్రకాశం జిల్లా ముప్పవరం, అద్దంకి మీదుగా



హైవే వెళుతుంది. ఈ హైవే పూర్తి చేస్తే 110 కి.మీ.లు దూరం తగ్గి, ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. ఈ హైవే ప్రకాశం, నెల్లూరు, కడప, శ్రీ సత్యసాయి జిల్లా మీదుగా వెళుతుంది. అలాగే అనంతపురం జిల్లా నుంచి అమరావతి వెళ్లేందుకు రోడ్ల అనుసంధానంపై ఫోకస్ పెట్టారు. మలకవేముల క్రాస్ దగ్గర జంక్షన్ ఏర్పాటు చేసి బీకేవీ (బెంగళూరు, కదిరి, విజయవాడ) ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లా జిల్లా నుంచి అమరావతికి కేవలం 5 గంటల్లో చేరేలా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 4 లైన్ హైవేను రూ. 707 కోట్లతో నిర్మించనున్నారు. అనంతపురం, బెంగళూరులను అనుసంధానం చేసే రోడ్లను మలకవేముల క్రాస్ దగ్గర కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా విజయవాడకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి నాలుగు లైన్ల రోడ్డు కూడా ప్రతిపాదించారు. అనంతపురం నుంచి ఉరవకొండకు రోడ్డు ప్రతిపాదన కన్సల్టేషన్ స్థాయిలో ఉంది.

TGTEL/25/A1132
మనవాళికి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# నాగపూర్ అభ్యర్థికి అబుదాబిలో ఎగ్జామ్

## సెంటర్ నీట్ అడ్మిట్ కార్డు వివాదం


Ministry of Education
Government of India
National Eligibility Cum Entrance Test (UG) - 2026
Admit Card-Provisional

| | | | |
|---|---|---|---|
| Roll Number | | Application Number | |
| Candidate's Name: | ABDULLAH MOHAMMAD TALIB | Father's/Mother's Name: | |
| Gender: | Male | Date of Birth: | 08-07-2008 |
| Category: | General | State of Eligibility: | MAHARASHTRA |
| Person with Disability: (PwD/PwBD) | No | Scribe: | - |
| | | Eligibility for Compensatory Time | - |
| Mode of Authentication during Registration Process | Type: PAN Card Number; Number | Type of Disability: | - |

Test Details

| | |
|---|---|
| Medium of Question Paper | English |
| Date of Examination | 21.06.2026 |
| Reporting/Entry Time at Centre | 11.00 A.M.(IST) |
| Entry Gate Closing Time at Centre | 01.30 P.M.(IST) Sharp |
| Timing of Examination | 02.00 P.M. to 05.15 P.M.(IST) |
| Test Centre Number and Name | 9903101 - ABU DHABI INDIAN SCHOOL |



**నాగపూర్ :** మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన ఓ విద్యార్థికి.. అబుదాబి సెంటర్ అడ్రస్‌తో నీట్ అడ్మిట్ కారు జారీ అయ్యింది. అబూదాబిలో సెంటర్ ఎగ్జామ్‌ను కేటాయించడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆ విద్యార్థికి కొత్త అడ్మిట్ కార్డు జారీ చేసింది. స్థానిక సిటీలోనే పరీక్ష కేంద్రాన్ని కేటాయించింది. జూన్ 21వ తేదీన నీట్ పునపరీక్ష జరగనున్న విషయం తెలిసిందే. కొత్త అడ్మిట్ కార్డులు జారీలో సెంటర్ మారడంతో విద్యార్థి ఆందోళనకు గుర్యారు. అప్లికేషన్‌లో టెస్ట్ సెంటర్ ప్రిఫరెన్స్ మహారాష్ట్రకే పరిమితం అయినా.. అబుదాబి సెంటర్ ఎలా చూపించిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ కేసులో సమస్యను పరిష్కరించినట్లు ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ కన్ఫర్మ్ చేశారు. ఆ అభ్యర్థికి నాగపూర్‌లోనే సెంటర్‌ను కేటాయించినట్లు చెప్పారు.అబ్దుల్లా మొహమ్మద్ తాలిబ్ అనే విద్యార్థి మే 3వ తేదీన నీట్ పరీక్షను నాగపూర్‌లోని సరస్వతి విద్యాలయలో రాశారు. అయితే పేపర్ లీక్ నేపథ్యంలో రీ-ఎగ్జామ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కొత్త అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకున్న తాలిబ్ షాక్ అయ్యాడు. యూఏఈలోని అబుదాబి స్కూల్‌లో సెంటర్ కేటాయించడం పట్ల ఆందోళనకు గురయ్యాడు. ఫస్ట్ ప్రిఫరెన్స్‌గా నాగపూర్ ఆ తర్వాత వార్ధా, భాంద్రా సిటీలను అభ్యర్థి ఎంపిక చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విదేశీ టెస్ట్ సెంటర్‌ను ఎంపిక చేయలేదన్నారు. మా పిల్లోడిని విదేశాలకు పంపాలన్న ఉద్దేశం లేదని, అతనికి పాస్‌పోర్టు లేదని, ట్రావెల్ ఏర్పాట్లు చేసే సమయం కూడా లేదని తండ్రి పేర్కొన్నారు. ఎగ్జామ్ సెంటర్ విషయంపై ఎన్టీఏ హెల్ప్ లైన్‌ను కాంటాక్ట్ అయ్యామని, ఫిర్యాదు నమోదు చేయడంతో కొత్త అడ్మిట్ కార్డు జారీ అయినట్లు తెలిపారు. టెక్నికల్ సమస్య వల్ల అడ్మిట్ కార్డులో అడ్రస్ మారినట్లు ఎన్టీఏ అధికారులు చెప్పారు.

# రైలులో సీటు కోసం గొడవ

## వ్యక్తిని కొట్టి చంపిన ప్రయాణికులు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో దారుణం జరిగింది. రైలులో సీటు కోసం జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తోటి ప్రయాణికులే అతడిని కొట్టి చంపారు. ఈ ఘటన ఢిల్లీ, షహదరా రైల్వే స్టేషన్‌లో యోగా ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం జరిగింది. మృతుడిని ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్‌కు చెందిన పంకజ్ ధర్మగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు వెల్లడించిన ప్రాథమిక వివరాల ప్రకారం.. షహదరా రైల్వేస్టేషన్, ప్లాట్‌ఫాం నెం.3 వద్ద యోగా ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ ఘటన జరిగింది.పంకజ్ ధర్మా అనే వ్యక్తి రైలులోని ఒక సీట్లో కూర్చునేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో రైలు చాలా రద్దీగా ఉంది. ఈ క్రమంలో అక్కడి సీట్లో కూర్చునేందుకు ప్రయత్నించిన పంకజ్‌కు, మరికొందరు ప్రయాణికులకు మధ్య సీటు విషయంలో వివాదం తలెత్తింది. ఇది వాగ్వాదానికి, అనంతరం ఘర్షణకు దారితీసింది. కొందరు ప్రయాణికులు పంకజ్ ధర్మపై పిడిగుద్దులతో దాడికి దిగారు. అతడిని తీవ్రంగా గాయపరిచారు. ఈ క్రమంలో స్థానిక రైల్వే పోలీసులకు సమచారం అందింది. వారు అక్కడికి వచ్చి పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించేలోపే అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే మిగతా పోలీసులు కూడా స్పందించి, పంకజ్ ధర్మను అక్కడినుంచి దగ్గర్లోని గురు తెగ్ బహదూర్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అక్కడి దృశ్యాలకు సంబంధించి రికార్డైన సీసీటీవీ వీడియోల్ని పరిశీలిస్తున్నారు. నిందితుల్ని గుర్తించి తగిన శిక్ష విధిస్తామన్నారు.

# దేవాలయ మండపం కూలి ఐదుగురు మృతి

## 18 మందికి గాయాలు శిథిలాల కింద పలువురు



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో దారుణం జరిగింది. ఒక దేవాలయ మండపం పిల్లర్, పైకప్పు కూలిన ఘటనలో ఐదుగురు మరణించగా, 18 మంది గాయపడ్డారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన మహారాష్ట్ర, పర్భని జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ప్రాథమిక సమచారం ప్రకారం.. పర్భని జిల్లా, మన్వట్ తాలూకాలోని యశ్వాడి దేవస్థాన సంస్థాన్‌కు చెందిన ఆలయానికి శనివారం ఉదయం నుంచి భారీగా భక్తులు వచ్చారు.ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయి రద్దీగా ఉంది. ఆలయ పరిధిలోని ఒక మండపం వద్ద ఒక పిల్లర్ నిర్మాణం జరుగుతోంది. ఈ పిల్లర్ పరిధిలో కూడా భక్తులు ఉన్నారు. అయితే, శనివారం మధ్యాహ్నం ఈ పిల్లర్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ మండపం పైభాగం కూడా కూలి అక్కడి భక్తులపై పడింది. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. 18 మంది గాయపడ్డారు. మరికొందరు ఆ శిథిలాల కింద చిక్కుకుని ఉండొొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు భక్తుల్ని రక్షించే చర్యలు చేపట్టారు. క్షత గాత్రుల్ని స్తానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్తితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద గాలింపు, తొలగింపు చర్యలు కొనసాగతున్నాయి.ఇంకా ఎవరైనా భక్తులు శిథిలాల కింద ఉన్నారేమోనని అధికారులు గాలిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఘటన స్తలంలో అధికారులు అంబులెన్సులు సిద్ధం చేశారు. అధికారయంత్రాంగం సహాయక చర్యల్ని పర్యవేక్షిస్తోంది.

# డీఎంకేకు మరో షాక్ కూటమి

## నుంచి వైదొలగిన ఐయూఎంఎల్



**చెన్నై:** తమిళనాడులో ప్రతిపక్షమైన డీఎంకేకు మిత్రపక్షాలు వరుసగా షాక్ ఇస్తున్నాయి. తాజాగా ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన రాజకీయ బంధానికి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) ముగింపు పలికింది. డీఎంకే నేతృత్వంలోని కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే భారీ విజయం సాధించడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించింది. దీంతో పలు పార్టీలు తమ వ్యూహాలను, పొత్తులను మార్చుకున్నాయి.కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమితో కలిసి పోటీ చేసిన ఐయూఎంఎల్ రెండు స్థానాలు గెలుచుకున్నది. అయితే, ఎన్నికల అనంతరం సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వానికి ఆ పార్టీ మద్దతు ఇచ్చింది. అధికార కూటమిలో చేరడంతో పాటు, రాష్ట్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యాన్ని దక్కించుకుంది.మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో డీఎంకే కూటమిని వీడటంపై రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఐయూఎంఎల్ నిర్ణయం తీసుకున్నది. డీఎంకేతో 60 ఏళ్ల రాజకీయ బంధాన్ని తెంచుకుంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఐయూఎంఎల్ జాతీయ అధ్యక్షుడు కె.ఎం. ఖాదర్ మొహిదీన్ ఈ విషయాన్ని వెల్లడించారు. తమ పార్టీ దాదాపు 60 ఏళ్లుగా డీఎంకే నేతృత్వంలోని కూటమితో కలిసి ప్రయాణించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక సంస్థల ప్రతినిధులుగా ప్రాతినిధ్యాన్ని పొందినట్లు చెప్పారు.అయితే రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయని, అందుకే డీఎంకేను వీడినట్లు ఖాదర్ మొహిదీన్ స్పష్టం చేశారు. 'ద్రవిడ తరహా పాలన కొనసాగుతుందని మేం ఆశించాం. కానీ ప్రజల తీర్పు భిన్నంగా ఉన్నది. టీవీకేకు సంపూర్ణ మెజారిటీ లభించనప్పుడు, రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి, తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించే పరిస్థితిని నివారించడానికి ఐయూఎంఎల్ మద్దతు ప్రకటించింది' అని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ నేత పవన్‌రాజే హత్య కేసు 20 ఏళ్ల తర్వాత

## నిందితుల్ని నిర్దోషులుగా తేల్చిన సీబీఐ కోర్టు



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో 20 ఏళ్లక్రితం కాంగ్రెస్ నేత పవన్‌రాజే హత్య కేసులో నిందితుల్ని సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఎన్సీపీ మాజీ నేత పదమ్‌సిన్హ్ పాటిల్ సహా తొమ్మిది మంది నిందితుల్ని దోషులుగా ప్రకటిస్తూ శనివారం తీర్పు వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. 2006లో అప్పటి కాంగ్రెస్ నేత పవన్‌రాజే నింబాల్కర్, అతడి డ్రైవర్ సమద్ ఖాజి హత్యకు గురయ్యారు. జూన్ 3న ముంబై నుంచి ఒస్మానాబాద్ వెళ్తుండగా వారి వాహనంపై కొందరు దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పవన్‌రాజే, సమద్ ఖాజి ఇద్దరూ మరణించారు.ఆ సమయంలో పవన్‌రాజే ఎమ్మెల్యే. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ హత్య కేసును సీబీఐ విచారించింది. అలాగే, దీని వెనుక పెద్ద కుట్ర ఉందని, రూ.30 లక్షల డబ్బు సమకూర్చడం వల్ల ఈ హత్య జరిగిందని ఆరోపించింది. ఈ హత్యకు అప్పటి ఎన్సీపీ నేత, మాజీ ఎంపీ పదమ్‌సింహ్ పాటిల్ ప్రధాన కారకుడు అని తేల్చింది. అలాగే, మరో ఎనిమిది మందిని దోషులుగా గుర్తించింది. ఈ ఆరోపణలను పదమ్‌సింహ్ పాటిల్ సహా నిందితులంతా ఖండించారు. తమకు ఈ హత్యతో సంబంధం లేదని చెప్పారు. పాటిల్.. ప్రస్తుత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పాటిల్‌కు సోదరుడు. ఈ కేసుపై సుదీర్ఘంగా సాగిన విచారణ అనంతరం నిందితుల్ని సీబీఐ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. పాటిల్‌తోసహా మొత్తం తొమ్మిది మందిని నిర్దోషులుగా తేల్చింది. 20 ఏళ్ల పాటు సాగిన విచారణ తర్వాత నిందితుల్ని కోర్టు నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు వెల్లడించింది.మరోవైపు ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీబీఐ.. దీన్ని వ్యతిరేకిస్తూ ముంబై హైకోర్టును ఆశ్రయించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన న్యాయ ప్రక్రియపై సీబీఐ దృష్టిపెట్టింది. ఈ తీర్పును మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేలు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. ఈ తీర్పుపై హైకోర్టును ఆశ్రయించాలని అమిత్ షా సూచించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ అంశం మహారాష్ట్రలో రాజకీయ దుమారం రేపే అవకాశం కూడా ఉంది. నిందితులకు, మృతుడికి రాజకీయ నేపథ్యం ఉండటమే ఇందుకు కారణం.

# హార్ముజ్ జలసంధిని మళ్లీ మూసేసిన ఇరాన్

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులే కారణం




**ఇరాన్ :** ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. హార్ముజ్ జలసంధిని మరోసారి మూసివేసింది. అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్ మళ్లీ హార్ముజ్‌ను మూసేసింది. దీనికి కారణం ఇజ్రాయెల్. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడమే ఇందుకు కారణం. శనివారం కూడా దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడిచేసింది. అమెరికాతో కుదుర్చుకున్న శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఇజ్రాయెల్ దాడులు చేసినందుకే హార్ముజ్‌ను మూసేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ జాయింట్ మిలిటరీ టాప్ కమాండ్ అయిన ఖతమ్ అల్ అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ప్రకటించింది.అంతేకాదు.. ఇజ్రాయెల్ చర్యలపై ఇది ప్రాథమిక స్పందన మాత్రమే అని, ఇకపై దాడులు ఆపకుంటే, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. దాడులు కొనసాగితే తీవ్ర పరిణామాలుంటాయని వార్నింగ్ ఇచ్చింది. ఈ నిర్ణయం ప్రపంచానికి షాకింగే. ముఖ్యంగా పశ్చిమాసియాపై ఇరాన్ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇరాన్ నిర్ణయంతో అక్కడి నౌకల కదలికలు నిలిచిపోయాయి. లెబనాన్‌పై శనివారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 16 మంది మరనించారు. వీరిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇంతకు ముందే శుక్రవారం ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అటు అమెరికా, ఇరాన్ మధ్య, ఇటు లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ శనివారం డ్రోన్లతో దాడి చేయడం సంచలనంగా మారింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై అమెరికా కూడా అసహనం వ్యక్తం చేస్తోంది.శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా దాడులు చేయడాన్ని తప్పుబడుతోంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు కీలక సూచన చేశారు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నెతన్యాహు తనకు చాలా మంచి మిత్రుడు అని, అయితే, ఆయన చర్యలను అడ్డుకోక తప్పదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఎలా స్పందిస్తుందో చూడాలి.

బంగ్లాదేశ్‌లో కదంతొక్కిన హిందువులు జైశ్రీరామ్

## నినాదాలతో ఢాకాలో నిరసన ఎందుకంటే



**బంగ్లాదేశ్:** మైనారిటీల హక్కులను కాలరాస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడి హిందువులు కదంతొక్కారు. రాముడి విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ హిందూ సంఘాలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో శుక్రవారం రాత్రి భారీ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది హిందువులు, విద్యార్థులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్, గైబంధ జిల్లాలోని పలాష్‌బరి కాంప్లెక్స్ దేవాలయ ప్రాంగణంలో 81 అడుగుల రాముడి విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. శ్రీశ్రీ రాధా గోవింద దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఈ విగ్రహం నిర్మాణం జరుగుతోంది. రాముడి విగ్రహంతో పాటు కృష్ణుడు, శివుడి విగ్రహాల్ని కూడా నిర్మిస్తున్నారు. ఇందులో రాముడి విగ్రహ నిర్మాణం అతిపెద్దది.ఈ నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తైంది. అయితే, రాముడి విగ్రహాన్ని నిర్మించవద్దని అక్కడి ముస్లిం సంఘాలు, మత గురువులు హెచ్చరించారు. దీంతో ప్రభుత్వం ఈ విగ్రహ నిర్మాణాన్ని నిలిపివేసింది. అలాగే, రాముడి విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇటీవల కొన్ని ముస్లిం సంఘాలు నిరసన చేపట్టాయి. దీనిలో భాగంగా రాముడి చిత్ర పటాన్ని అవమానపరిచాయి. విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడాన్ని, రాముడి చిత్ర పటాన్ని అవమానించడాన్ని నిరసిస్తూ ఢాకాలో హిందువులు శుక్రవారం రాత్రిపూట కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదాలు చేశారు. ఢాకాలోని షాబాగ్ ఇంటర్‌సెక్షన్ నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ చేశారు. అనేక హిందూ సంఘాలు, విద్యార్థి సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. ఢాకాలోని రిపోర్టర్స్ యునిటీ బిల్డింగ్ వద్ద కూడా మరికొందరు నిరసన చేపట్టారు. విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిందితుల్ని మూడు రోజుల్లోగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ట్రంప్ మాట లెక్కచేయని నెతన్యాహు లెబనాన్‌పై

## మళ్లీ ఇజ్రాయెల్ దాడులు ఐదుగురు మృతి



**పశ్చిమాసియా:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించి ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి అమెరికా సిద్ధమవుతుంటే.. ఈ ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గండికొడుతోంది. లెబనాన్‌పై వరుసగా దాడులు చేస్తోంది. శనివారం కూడా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. దక్షిణ లెబనాన్‌పై ఈ రోజు ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఐదుగురు మరణించారు. హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే.. ఇజ్రాయెల్ దాడికి దిగడం విశేషం.ఈ దాడిపై లెబనాన్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. దక్షిణ లెబనాన్‌లోని నబాతే జిల్లాలోని అనేక ప్రదేశాలపై ఇజ్రాయెల్ డ్రోన్ దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక ఇండ్లు, బిల్డింగులు ధ్వంసమయ్యాయి. ఐదుగురు మరణించారు. ఫిరంగి దాడులు కూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా వరుసగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. అంతకుముందు శుక్రవారం జరిపిన దాడుల్లో కూడా 16 మంది మరణించారు. అనేకమంది గాయపడగా, పలువురు కూలిన బిల్డింగులు, ఇండ్ల శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, ఇజ్రాయెల్ దాడులపై అమెరికా ఆగ్రహంగా ఉంది. ఒకపక్క ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం కుదుర్చుకుని, యుద్ధాన్ని ముగించాలని భావిస్తుంటే.. ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై దాడులు చేస్తోంది. అక్కడ ఇరాన్ మద్దతుతో నడుస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాద శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేస్తోంది.

మనవార్తకి జనంవార్త ప్రతి అక్షరం.. జనం కోసం.. TGTEL/25/A1132

# హైతీ ఆశలు ఆవిరి 3-0

## గోల్స్ తేడాతో బ్రెజిల్ విక్టరీ




**న్యూయార్క్:** ఫిఫా వరల్డ్‌కప్‌లో జరిగిన గ్రూప్ సీ మ్యాచ్‌లో.. బ్రెజిల్ జట్టు విజయం సాధించింది. 3-0 గోల్స్ తేడాతో హైతీపై విక్టరీ కొట్టింది. బ్రెజిల్ ప్లేయర్ మాథ్యూస్ కున్హా రెండు గోల్స్ చేశాడు. మొరాకోతో జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో బ్రెజిల్‌పై విమర్శలు వచ్చాయి. ఆ మ్యాచ్ డ్రా కావడంతో ప్లేయర్లు సరిగా పర్ఫార్మ్ చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైతీతో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ ఆటగాళ్లు దూకుడు పెంచారు. ఆ జట్టులో వినిసియస్ జూనియర్ మరో గోల్ చేశాడు. స్ట్రయికర్ ఇగోర్ థియాగో స్థానంలో ఆడిన కున్హా.. 23వ నిమిషంలోనే తొలి గోల్ చేశాడు. హైతీ డిఫెండర్ హన్నెస్ డిల్‌క్రాక్స్‌కు బంతి తగిలి నెట్‌లోకి దూసుకెళ్లింది. వినిసియస్ జూనియర్ ఇచ్చిన ఓ పాస్‌ను .. టాప్ కార్నర్ షాట్‌తో కున్హా గోల్‌గా మలిచాడు. ఫస్ట్ హాఫ్ స్టాప్ చేసే సమయంలో వినిసియస్ జూనియర్ ఓ గోల్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ ప్లేయర్ రాఫినా గాయపడ్డాడు. అతని స్థానంలో రయాన్‌ను ఆడించారు. బ్రెజిల్ కీపర్ అలిసన్ అద్భుతంగా చేశాడు. రెండో ఓటమితో ఈ టోర్నీ నుంచి హైతీ నిష్క్రమించినట్లు అయ్యింది. గ్రూపు సీలో ఆ జట్టు ఇంకా ఖాతా తెరవలేదు.

## డీసీ బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్



**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్ యువరాజ్ సింగ్ కోచ్‌గా మారనున్నాడు. 2027 ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. యువరాజ్‌కు ఇదే తొలి అధికారిక కోచింగ్ బాధ్యత కానుంది. 2019లో తన చివరి ఐపీఎల్ మ్యాచ్ ఆడిన యువీ ఆ తర్వాత అన్ని రకాల పోటీ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. డీసీ క్రికెట్ డైరెక్టర్‌గా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నాడు.దాదా చొరవతోనే యువీ డీసీ బ్యాటింగ్ కోచ్‌గా చేరనున్నాడు. కాగా, 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ నెగ్గడంలో అత్యంత కీలక పాత్ర పోషించిన యువీకి యువ ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. ప్రస్తుత భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మకు తను వ్యక్తిగత మెంటార్‌గా వ్యవహరించి వారిని మేటి ఆటగాళ్లుగా మార్చాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ సైతం ఫామ్ కోల్పోయిన సమయంలో యువరాజ్ సలహాలు, సూచనలు తీసుకున్నాడు.

# నాకౌట్‌కు మెక్సికో



**గ్వాడలజారా (మెక్సికో):** ఫిఫా ప్రపంచకప్ లో ఆతిథ్య మెక్సికో అదరగొట్టింది. గ్రూప్-ఎ లో వరుసగా రెండో విజయంతో మెగా టోర్నమెంట్‌లో నాకౌట్ (రౌండ్-32) దశకు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. ప్రేక్షకులతో కిక్కిరిసిన ఎస్టాడియో అక్రాన్ స్టేడియంలో శుక్రవారం హోరాహోరీగా జరిగిన గ్రూప్-ఎ పోరులో మెక్సికో 1-0 తేడాతో దక్షిణ కొరియాను ఓడించింది. ఆట మధ్యలో కొరియా డిఫెన్స్ యూనిట్ చేసిన ఘోర తప్పిదాన్ని అనుకూలంగా మార్చుకున్న మెక్సికో గోల్ కొట్టి ముందంజ వేసింది. గత ప్రపంచకప్‌లో గ్రూప్ దశలోనే నిష్క్రమించిన మెక్సికో.. ఈసారి స్వదేశంలో నాకౌట్ చేరి అభిమానులను సంబరాల్లో ముంచెత్తింది. ఈ గెలుపుతో మెక్సికో 6 పాయింట్లతో గ్రూప్-ఎ లో అగ్రస్థానంలో నిలిచింది. ఇదే గ్రూప్‌లో చెక్ రిపబ్లిక్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మరో మ్యాచ్ 1-1తో డ్రాగా అయింది.కొరియా తప్పిదం.. రోమో మెరుపు గోల్‌ఈ మ్యాచ్ ఫస్టాఫ్ ఎలాంటి గోల్స్ లేకుండా చప్పగా సాగింది. అయితే రెండో సగం ప్రారంభమైన కొద్దిసేపటికే ఆట మలుపు తిరిగింది. 50వ నిమిషంలో దక్షిణ కొరియా గోల్‌కీపర్ కిమ్‌స్యుంగ్జు, డిఫెండర్ లీగియుక్ ఒకరి నొకరు ఢీకొనడంతో బంతి చేజారింది. అక్కడే సిద్ధంగా ఉన్న మెక్సికో మిడ్‌ఫీల్డర్ లూయిస్ రోమో ఏమాత్రం ఆలస్యం చేయకుండా బాల్‌ను ఖాళీ గోల్ పోస్ట్‌లోకి పంపి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. 75వ నిమిషంలో మెక్సికో రెండో గోల్ సాధించేందుకు చాలా చేరువగా వచ్చింది. ఆ జట్టు ఆటగాడు రావుల్ జిమెనెజ్ కొట్టిన షాట్‌ను కొరియా కీపర్ కిమ్ అడ్డుకున్నాడు. మరోవైపు స్కోరు సమం చేసేందుకు కొరియన్లు చాలా ప్రయత్నాలు చేశారు. ఆట చివర్లో దాడుల్లో వేగం పెంచారు. 87వ నిమిషంలో గోల్ చేసే సువర్ణావకాశాన్ని కోల్పోయింది.కొరియా ప్లేయర్ చో గుయ్-సంగ్ హెడర్ ద్వారా కొట్టిన క్లోజ్-రేంజ్ షాట్‌ను మెక్సికో గోల్‌కీపర్ రావుల్ రాంజెల్ అద్భుతంగా అడ్డుకున్నాడు. ఆ వెంటనే రీబచింద అయిన బంతిని యాంగ్ హ్యున్-జున్ మళ్లీ గోల్ కొట్టేందుకు ప్రయత్నించగా, రాంజెల్ తన కుడి చేతిని చాచి బాల్ లైన్ దాటకుండా ఆపాడు. మరోవైపు దక్షిణ కొరియా భారీ అంచనాలు పెట్టుకున్న స్టార్ ఆటగాడు, లాస్ ఏంజిల్స్ ఎఫ్‌సీ ఫార్వర్డ్ సన్ హ్యూంగ్-మిన్ ఈ మ్యాచ్‌లోనూ నిరాశపరిచాడు. ప్రపంచకప్‌లో కొరియా తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన 33 ఏండ్ల సన్ ఏమాత్రం ప్రభావం చూపలేకపోవడంతో 57వ నిమిషంలోనే కోచ్ అతడిని వెనక్కి పిలిచాడు.

# భారత్‌తో మూడో వన్డే

## ఆఫ్ఘనిస్తాన్ ఫస్ట్ బ్యాటింగ్



**చెన్నై:** ఆఫ్ఘనిస్తాన్, భారత్ మధ్య ఇవాళ మూడో వన్డే జరుగుతోంది. తొలుత టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నది. తొలి రెండు వన్డేల్లో నెగ్గిన గిల్ సేన.. వన్డే సిరీస్‌ను చేజిక్కించుకన్న విషయం తెలిసిందే. ఇక ఇవాళ్టి మ్యాచ్ కోసం భారత జటులో మూడు మార్పులు జరిగాయి. ప్రసిద్ధ కృష్ణ, హర్ష్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డిలను జట్టులోకి తీసుకున్నారు. ఆఫ్ఘనిస్తాన్ జట్టులో నాలుగు మార్పులు చేశారు. ఫైనల్ వన్డేలోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని గిల్ సేన భావిస్తున్నది.

# నాసర్ గర్ల్స్ జట్టుకు ట్రోఫీ



**హైదరాబాద్, :** సీఐఎస్‌సీఈ ఏపీ, తెలంగాణ ప్రిసుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ అండర్-17 బాలిక విభాగంలో హైదరాబాద్ ఖైరతాబాద్‌కు చెందిన నాసర్ స్కూల్ అమ్మాయిల జట్టు విజేతగా నిలిచింది.గచ్చిబౌలిలో శుక్రవారం జరిగిన ఫైనల్లో నాసర్ గర్ల్స్ స్కూల్ టీమ్ 1-0 గోల్ తేడాతో షేర్‌వుడ్ పబ్లిక్ స్కూల్‌పై విజయం సాధించింది.

# అర్జున్ జట్టుకు రజతం




**హాంకాంగ్:** ఫిడే వరల్డ్ టీమ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్ మాస్టర్, తెలంగాణ కుర్రాడు ఇరిగేశి అర్జున్ నాయకత్వంలోని టీమ్ ఎంజీడీ1 రజతం అందుకుంది. శుక్రవారం ముగిసిన ఈ మెగా టోర్నీలో చైనాకు చెందిన డ్రాగన్ చిల్లింగ్ జట్టు విజేతగా నిలిచింది. చిల్లింగ్, ఎంజీడీ1, హెక్సామైండ్ జట్లు తలో 18 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాయి. అయితే, మెరుగైన టైబ్రేకర్ స్కోరు (647.5) సాధించిన చైనాకు చెందిన డ్రాగన్ చిల్లింగ్ జట్టు టైటిల్‌ను కైవసం చేసుకుంది.డిఫెండింగ్ చాంపియన్ టీమ్ ఎంజీడీ1 జట్టు 632 టైబ్రేకర్ స్కోరుతో రన్నరప్ నిలిచింది. మెజా రిటీ ఇండియన్స్‌తో కూడిన ఎంజీడీ జట్టులో అర్జున్ 12 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లు సాధించి జటును ముందుండి నడిపించాడు. నిహాల్ సరిన్ (10 మ్యాచ్‌ల్లో 6.5), ద్రోణవల్లి హారిక (12 మ్యాచ్‌ల్లో 7.5), లో-రేటింగ్ బోర్డుపై ఆడిన ఆర్యన్ షా (12 మ్యాచ్‌ల్లో 10.5)రన్నరప్‌గా నిలిచినందుకు అర్జున్ జట్టు సుమారు రూ. 70 లక్ష ప్రైజ్ మనీ అందుకుంది.

## ఇంగ్లండ్ పర్యటనకు పాండ్యా దూరం

# 'నేను రెడీ'అంటున్న కోహ్లి



భారత స్టార్ బ్యాటర్ హార్దిక్ పాండ్యా వంసగా మరో సిరీస్‌కు దూరం కానున్నాడు. ఐపీఎల్ 19వ సీజన్‌లో వెన్నునొప్పితో ఇబ్బ ంది పడిన పాండ్యా.. అఫ్గనిస్థాన్‌తో వన్డేలకు అందుబాటులో లేడు. త్వరలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు సైతం ఆ పేస్ ఆల్‌రౌండర్ అందుబాటులో ఉండడం లేదు. అందుకు కారణం 50 ఓవర్ల ఫార్మాట్‌కు అవసరమైన ఫిట్‌నెస్ సాధించకపోవడమేనని సమాచారం. టీమిండియాకు తీపికబురు ఏంటంటే.. విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ సిరీస్‌లో ఆడే అవకాశాలున్నాయి.
ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు కీలక ఆటగాడైన హార్దిక్ పాండ్యా సేవల్ని కోల్పోనుంది. 19వ సీజన్ ఐపీఎల్‌లో వెన్ను నొప్పితో ఇబ్బందిపడిన పాండ్యా.. సీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్నాడు. ఈమధ్యే ఫిట్‌నెస్, బౌలింగ్ పరీక్ష నిర్వహించగా అతడు నిర్దేశించిన ప్రమాణాలు అందుకోలేదు. బౌలింగ్ భారం పడుతున్నందున పాండ్యా కోలుకునేందుకు మరింత సమయం పట్టనుందని సీఓఏ చెబుతోంది.మరోవైపు.. ఐపీఎల్ 19వ సీజన్‌లో తొడ కం డరాల గాయంతో బాధ పడిన విరాట్ కోహ్లీ వేగంగా కోలుకుంటున్నాడు. అఫ్గనిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన రన్ మెషిన్ ఇంగ్లండ్ సిరీస్ లక్ష్యంగా సన్నద్ధమవుతున్నాడు. 'కుడి తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడు తున్న విరాట్ కోహ్లీ వేగంగా కోలుకుం టున్నాడు. లండన్‌లో అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బృందం పర్యవేక్షించింది. ప్రస్తుతం రిహాబిలిటేషన్‌లో ఉన్న కోహ్లీ.. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అవకాశాలు మెరుగవు తున్నాయి' అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డేల్లోనే కొనసాగు తున్న విరాట్ జూన్ 22న బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరనున్నాడు. అక్కడ రిహాబిలిటేషన్‌లో ఫిట్‌నెస్ చాటుకుంటే ఇంగ్లండ్ పర్యటనకు కోహ్లీ వెళ్లడం పక్కా. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ఆడాలనుకుంటున్న కోహ్లీకి ఈ సిరీస్ కీలకం కానుంది. జూలై 14 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్యమూడు వన్డేల సిరీస్ జరుగనుంది.

## సచిన్ లికార్డు బద్దలు కొట్టేందుకు

# దూసుకొస్తున్న జో రూట్




న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (15,921) తర్వాత ఈ అరుదైన ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రూట్ రికార్డులకెక్కాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో అతడు ఈ ఫీట్ సాధించాడు. ప్రస్తుతం 35 ఏళ్ల జో రూట్, సచిన్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టడానికి మరో 1,921 పరుగుల దూరంలో ఉన్నాడు.టెస్ట్ క్రికెట్‌లో 14000 పరుగుల క్లబ్‌లోకి జో రూట్‌న్యూజిలాండ్‌తో రెండో టెస్టులో ఈ ఫీట్ నమోదు సచిన్ వరల్డ్ రికార్డుకు దగ్గరైన ఇంగ్లాండ్ స్టార్‌ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ .. టెస్టుల్లో 14,000 పరుగుల మైలు రాయిని చేరాడు. న్యూజిలాండ్‌తో జరుగు తున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రెండు పరుగులు చేయడం ద్వారా అతడు ఈ ఫీట్ సాధించాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన రెండో క్రికెటర్‌గా అతడు నిలిచాడు. ఈ క్రమంలోనే టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన వ్యక్తిగా ఉన్న సచిన్ టెండూల్కర్ రికార్డుకు రూట్ చేరువయ్యాడు. సుమారుగా మరో 1800ం రన్స్ చేస్తే.. రెడ్ బాల్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌గా రూట్ అవతరిస్తాడు.
టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌ల జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు తన టెస్ట్ కెరీర్‌లో 15,921 పరుగులు సాధించాడు. సచిన్ 2010లో ఈ ఫీట్ సాధించాడు. అయితే ఈ రికార్డు ఎప్పటికీ చెరిగిపోదని అంతా భావించారు. టెస్ట్ క్రికెట్‌కు ఆసక్తి తగ్గుతున్న ప్రస్తుత రోజుల్లో సచిన్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుందనే విశ్లేషణలు వినిపించాయి. కానీ రెడ్ బాల్ క్రికెట్ అంటే ఆసక్తిచూపించే ఇంగ్లాండ్‌లో పుట్టిన జో రూట్.. ఈ ఫార్మాట్‌కు ప్రాణం పోస్తున్నాడు.

# క్లీన్‌స్వీప్ లక్ష్యంగా



**చెన్నై:** తొలి రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకున్న టీమిండియా.. అఫ్ఘానిస్థాన్‌తో ఆఖరి సవాల్‌కు సిద్ధమైంది. చెన్నై చెపాక్ స్టేడియంలో శనివారం జరిగే మూడో, ఆఖరి వన్డేలోనూ అఫ్గాన్ ను చిత్తు చేసి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పైనే అందరి దృష్టి నెలకొంది. విరాట్ కోహ్లీ గాయం నుంచి కోలుకుని తిరిగొస్తే.. కెప్టెన్ గిల్ మళ్లీ ఓపెనర్‌గా రోహిత్ శర్మతో కలిసి బరిలోకి దిగాల్సి ఉంటుంది.ఈ తీవ్ర పోటీ మధ్య వన్డే జట్టులో తన స్థానాన్ని కాపాడుకోవాలంటే జైస్వాల్ ఈ మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాల్సిందే. మరోవైపు సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ సరికొత్త సవాలును ఎదుర్కొంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ రీఎంట్రీతో రాహుల్ తనకిష్టమైన 5వ స్థానాన్ని వదులుకుని 6వ స్థానంలో బ్యాటింగ్‌కు రావాల్సి వస్తోంది. ఐదో నంబర్‌లో సత్తా చాటిన కేఎల్ ఆరో నంబర్‌లో 15 మ్యాచ్‌ల్లో 41.5 సగటుతో 332 పరుగులు మాత్రమే చేశాడు.ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చే రాహుల్ వేగంగా పరుగులు రాబడుతూ ఫిని షర్ పాత్రకు ఎంత వరకు అలవాటు పడతా డనేది ఆసక్తికరంగా మారింది. ఇక, బౌలింగ్ విభాగంలో పేసర్ హర్షిత్ రాణా గాయం నుంచి కోలుకుని జట్టులో చేరాడు. గత రెండు మ్యాచ్‌లు ఆడిన అర్ష్‌దీప్ సింగ్ స్థాన ంలో రాణాను తుది జట్టులోకి తీసుకునే అవ కాశం ఉంది. మరోవైపు ఈ పర్యటనలో ఏకైక టెస్టు, గత రెండు వన్డేల్లో పూర్తిగా విఫలమైన అఫ్గాన్ కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా గట్టి పోటీ ఇచ్చి గౌరవప్రదంగా సిరీస్‌నుముగించాలని భావిస్తోంది.

# ఫార్ములా వన్ అధ్యయనానికి టాస్క్ ఫోర్స్

## 2028లో ఇండియన్ గ్రాండ్ పిక్స్ సాధ్యమేనా



భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ వేగం పుంజు కోనుంది. ఫార్ములా వన్ రేసును ఆరంబించేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ పావులు కదుపుతోంది. క్రీడా మంత్రి మన్సూఖ్ మాం డవీయ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. త్వంలోనే ఫార్ములా వన్.. వంటి మోటార్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. 2028లో భారత గడ్డపై మోటార్ గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్ జరపడమే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ సలహాలు, సూచనలు ఇవ్వనుంది.సాకర్‌తో పాటు మోటార్ స్పోర్ట్స్ వంటి ఆటల్ని ఇష్టపడే భారతీయులు చాలామందే. బుల్లెట్ వేగంతో రయ్‌రయ్‌మంటూ ట్రాక్ మీద కార్లు దూసుకెళ్లే ఫార్ములా వన్‌ను చూసేందుకు రెండు కళ్లు చాలవు. అందుకే.. ఈ ఆటను మనదేశంలోకి మళ్లీ తీసుకొచ్చేందుకు క్రీడల మంత్రి మన్సూఖ్ మాండవీయ ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో ప్రస్తుతం మోటార్ స్పోర్ట్స్ పరిస్థితి ఎలా ఉంది? అనేది తేల్చడం కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్‌లో ఈ ఆటను మరింత విస్తరించేందుకు అవసరమైన ఏర్పాట్లు, విధివిధానాల ఖరారు బాధ్యతల్ని ప్రత్యేక బృందానికి అప్పగించినట్టు మాండవీయ వెల్లడించారు.భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అధ్యయనానికి నలుగురు -- ఐదుగురు సభ్యులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మన దేశంలో ఈ ఆటకు ఎంత ఆదరణ ఉంది మోటార్ స్పోర్ట్స్ విస్తరణ అవకాశాలు.. వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ దృష్టి సారించనుంది. భారత్‌లో ఈ ఆటను అభివృద్ధి చేయడం ద్వారా ఒనగూరే అంతర్జాతీయ, ఆర్థిక, పర్యాటక, పెట్టుబడి పరమైన ప్రయోజనాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. రెండేళ్లలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ నిర్వహించడమే మా లక్ష్యం అని మాండవీయ పీటీఐతో పేర్కొన్నారు. నిరుడు డిసెంబర్‌లో భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అభిమానుల సంఖ్య 7.9 కోట్లుగా ఉందని ఫార్ములా వన్ గణాంకాలు వెల్లడిoచాయి.

# ఆఫ్ఘన్ టాప్ ఆర్డర్‌ను

## కూల్చేసిన ప్రసిద్ధ కృష్ణ



**చెన్నై:** ఇండియన్ పేస్ బౌలర్ ప్రసిద్ధ కృష్ణ సూపర్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌ను దారుణంగా దెబ్బతీశాడు. చెన్నైలో జరుగుతున్న మూడో వన్డేలో . బౌలర్ ప్రసిద్ధ కృష్ణ మొదటి నాలుగు వికెట్లను తన ఖాతాలోనే వేసుకున్నాడు. తొలి స్పెల్‌లో 5 ఓవర్లు వేసి ఆరు పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఆఫ్ఘన్ బ్యాటర్లు గుర్బాజ్, జద్రాన్, రహ్మాత్ షా, రసూలీని వరుసగా ఔట్ చేశాడు. దీంతో పీకల్లోతు కష్టాల్లో పడింది ఆఫ్ఘనిస్తాన్. చెన్నై పిచ్‌పై బౌన్స్‌ను రాబట్టిన ప్రసిద్ధ కృష్ణకు.. ఆఫ్ఘన్ బ్యాటర్లు తమ వికెట్లను సమర్పి ంచుకున్నారు. అయితే తొలి మూడు క్యాచ్ లను మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అందు కున్నాడు. ఫస్ట్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేసిన రోహిత్. తొలి మూడు క్యాచ్ లను దాదాపు ఒకే తరహాలో అందుకున్నార 15 ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ 4 వికెట్ల నష్టానికి 69 రన్స్ చేసింది.హస్మతుల్లా,హజ్మతుల్లా ప్రస్తుతం క్రీజ్ లో ఉన్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# విష్ణు ఆలయ రహస్యాలతో

## 'నాగబంధం' ఆసక్తికరంగా ట్రైలర్




యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్ మరియు అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 03న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని 'ది ప్యారడైజ్' నుంచి రాఘవ్ జూయల్

## ఫస్ట్ లుక్ విక్రమ్ మాలిక్‌గా అదిరే ఎంట్రీ




స్టార్ నటుడు నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బాలీవుడ్ నటుడు రాఘవ్ జూయల్ ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆయన పుట్టినరోజు సందర్భంగా జూన్ చిత్ర బృందం 'విక్రమ్ మాలిక్' క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ను విడు దల చేసింది. ఈ గ్లింప్స్‌లో రాఘవ్ జూయల్ పవర్‌ఫుల్ అండ్ అథారిటేటివ్ 'విక్రమ్ మాలిక్' పాత్రలో కనిపించారు. నిప్పులు, వాన, గందరగోళం మధ్య మెడలో భారీ గోల్డ్ చెయిన్స్‌తో కారుపై నుంచి దూకుతూ రగ్గడ్ అండ్ డేంజరస్ లుక్‌లో అదరగొట్టారు. "ఖాన్దాన్ కా షాన్, దోస్తోన్ కా జాన్.. విక్రమ్ మాలిక్ కి స్వాగతం సుస్వాగతం.. షెహర్ మేరా, నామ్ మేరా.. వెల్‌కమ్ టు జడల్ జమానా" అనే డైలాగ్ విక్రమ్ మాలిక్ పవర్‌ను చూపిస్తోంది. గ్లింప్స్ చివర్లో నాని ధగడ్ పాత్రలో, రాఘవ్ జూయల్ మధ్య వచ్చే ఫేస్ ఆఫ్ సీన్ థియేటర్లలో పూనకాలు తెప్పించేలా ఉంది. అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ క్యారెక్టర్ ఎలివేషన్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. 'దసరా' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న రెండో చిత్రమిది. సికింద్రాబాద్‌లోని ఒక స్లమ్ నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో నాని, మోహన్ బాబు షికంజా మాలిక్ పాత్రలో, రాఘవ్ జూయల్, కాయాదు లోహర్ హీరోయిన్‌గా, సోనాలి కుల్కర్ణి, సంపూర్ణేష్ బాబు బిర్యానీ పాత్రలో నటిస్తున్నారు.

# సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది



పురాణ రహస్యాలు, దివ్యశక్తుల మహిమలు, సాహసభరితమైన అంశాల కలయికతో శుక్రవారం విడుదలైన 'నాగబంధం' ట్రైలర్ విజువల్ ఫీస్ట్‌లా సాగింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న 'నాగబంధం-ది సీక్రెట్ ట్రెజర్' ట్రైలర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. శతాబ్దాల నాటి రహస్యం చుట్టూ నడిచిన ఈ కథలో అనంత పద్మనాభ స్వామి ఆలయంలో భద్రపరచబడిన పవిత్రమైన బ్రహ్మకమలం కీలకమైన అంశంగా కనిపించింది. తరాలుగా రక్షింపబడుతున్న బ్రహ్మ కమలంను స్వాధీనం చేసుకోవాలనే దుష్టశక్తుల పన్నాగాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. శివుడి ఆవిర్భావం, నాగసాధువుల ప్రవేశం ట్రైలర్‌లో ఉత్కంఠను పంచాయి. ఈ సినిమా అద్భుతమైన థియేట్రికల్ అనుభూతినందిస్తుందని, టీమ్ అంతా ఓ విజన్‌తో పనిచేశామని, నిర్మాణపరంగా అత్యున్నతంగా ఉంటుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. ఈ సినిమా చేయడం దైవానుగ్రహమని, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే చిత్రమిదని నిర్మాత కిషోర్ అన్నపురెడ్డి తెలిపారు. పురాతన ఆలయాల రహస్యాన్ని రాబోవు తరాలకు తెలియజేప్పే చిత్రమిదని హీరో విరాట్‌కర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు అబి-జునైద్‌తోపాటుయూనిట్‌సభ్యులందరూ పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నించే పాత్రలో



అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. 'చీదీఖ 111' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. బ్లాక్‌బస్టర్ 'వీరసింహారెడ్డి' తర్వాత వీరి కలయికలో వస్తున్న సినిమా కావడమే అందుకు కారణం. బాలకృష్ణ పుట్టినరోజు కానుకగా ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ కూడా సినిమాపై అంచనాలు పెంచింది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది. శుక్రవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఇందులోని కాజల్ పోషిస్తున్న పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ప్రభుత్వ కార్యాలయ వాతావరణంలో.. ఫైళ్లు, అధికారిక పత్రాల మధ్య కళ్లజోడుతో హుందాగా నిలబడివున్న కాజల్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కాజల్ గెటప్‌ని బట్టి, ఇందులో ఆమె ప్రభుత్వ అధికారిణి పాత్ర పోషిస్తున్నదని అర్థమవుతున్నది. ఆత్మవిశ్వాసం, నిబద్ధత, స్థిరత్వం ఆమె కళ్లలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. 1993 ముంబై నేపథ్యంలో ఉత్కంఠకు గురిచేసే హింసాత్మక ప్రపంచానికి ఎదురునిలిచే డేర్ డెవిల్‌గా ఇందులో కాజల్ కనిపించనున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ యాక్షన్ డ్రామాలో మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయి మాధవ్ బుర్రా, కెమెరా: అరవింద్ .ఎస్ కశ్యప్, సంగీతం: తమన్.

### హాలీవుడ్‌లో విషాదం 'ఫ్రెండ్స్' దర్శకుడు

# జేమ్స్ బరోస్ కన్నుమూత




హాలీవుడ్‌లో విషాదం నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ పొందిన 'ఫ్రెండ్స్', 'చీర్స్' వంటి ఐకానిక్ అమెరికన్ సిట్‌కామ్‌ల దర్శకుడు జేమ్స్ బరోస్ కన్నుమూశారు. 85 ఏళ్ల బరోస్ శుక్రవారం రాత్రి నిద్రలోనే ప్రశాంతంగా తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఈ విషాద వార్త తెలియగానే హాలీవుడ్ పరిశ్రమతో పాటు 'ఫ్రెండ్స్' వెబ్ సిరీస్ నటీనటులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తమ ప్రియమైన దర్శకుడికి నివాళులర్పించారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో జేమ్స్ బరోస్ దాదాపు 1000కి పైగా టెలివిజన్ ఎపిసోడ్‌లకు దర్శకత్వం వహించి రికార్డు సృష్టించారు. 'ఫ్రెండ్స్'తో పాటు చీర్స్, ఫ్రేజియర్, విల్ అండ్ గ్రేస్, ది బిగ్ బ్యాంగ్ థియరీ, టూ అండ్ ఏ హాఫ్ మెన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కామెడీ షోలను ఆయన రూపొందించారు. తన అద్భుతమైన దర్శకత్వ ప్రతిభకు గానూ ఆయన ఏకంగా 11 ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డులను గెలుచుకున్నారు. జేమ్స్ బరోస్ మరణంపై 'ఫ్రెండ్స్' సిరీస్ నటులు డేవిడ్ శ్విమ్మర్, మాట్ లెబ్లాంక్, లిసా కుద్రో సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "జిమ్మీ బరోస్ తాను పనిచేసిన ప్రతి నటుడిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసేవారు. ఆయన కామెడీని మరింత నవ్వించేలా, ఎమోషన్‌ను మరింత హృదయానికి హత్తుకునేలా మార్చేవారు. ఆయన చూపించిన ఆప్యాయత మాకు ఒకబంలాంటి సురక్షితమైన అనుభూతిని ఇచ్చింది" అని డేవిడ్ శ్విమ్మర్ భావోద్వేగంగా రాశారు.

# మున్నా ప్రేమ ఫలించిందా

# దీవాన మూవీ రివ్యూ




గప్‌చుప్‌గా చిత్రీకరణ జరుపుకొని, గత రెండు నెలలు క్రితమే ప్రమోషన్స్ మొదలుపెట్టారు 'దీవాన' మేకర్స్. ఈ సినిమా టైటిల్, వివరాలు, ప్రచార చిత్రాలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక గీతా డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేయడంతో సినిమాపై అంచనాలు అమాంతంగా పెరిగాయి. అందరూ కొత్త వారితో చేసిన ఈ చిరు ప్రయత్నం విజయవంతమైందా లేదా అనేది తెలుసుకునే ముందు కథేంటో చూద్దాం..

**కథ**

డిగ్రీ చదుకొని కూడా ఉద్యోగం సద్యోగం లేకుండా ఫ్రెండ్స్‌తో వీధులెమ్మటి తిరిగే ఏ మాత్రం బాధ్యత లేని కుర్రాడు మున్నా (హర్షిత్‌రెడ్డి). ఎప్పుడూ గొడవలు, అల్లర్లు, ఫ్రెండ్స్‌తో సరదాలు.. ఇదే అతని దినచర్య. అలాంటి మున్నాకు అనుకోకుండా అమూల్య(స్నేహ మణిమేగలై) తారసపడుతుంది. తొలి చూపులోనే ఆమెను ప్రేమించేస్తాడు. ఆమె ప్రేమను దక్కించుకునేందుకు ప్రయత్నాలు కూడా మొదలుపెడతాడు. ఓ సమయంలో ఆమెకు లవ్ ప్రపోజ్ కూడా చేస్తాడు. మున్నా వల్ల విసిగిపోయిన అమూల్య.. అతన్ని ఎలాగైనా వదిలించుకోవాలని కొన్ని షరతులు విధిస్తుంది. గవర్నమెంట్ ఉద్యోగాన్ని సాధించి వస్తే ప్రేమను ఒకే చేస్తానని, అప్పటిదాకా అసలు తనకు కనిపించటానికి కూడా వీల్లేదంటూ షరతులు విధిస్తుంది. తను ప్రభుత్వోద్యోగం సాధించలేడని అమూల్య విశ్వాసం అనమాట. మరి అమూల్య ప్రేమ కోసం మున్నా గవర్నమెంట్ ఉద్యోగాన్ని సాధించాడా అమూల్య అనుకున్నట్టే మున్నా గవర్నమెంట్ ఉద్యోగాన్ని పొందలేక చతికిల పడ్డాడా అసలు మున్నా ప్రేమ ఫలించిందా మున్నాను అమూల్య దూరం పెట్టడానికి గల కారణం ఏంటి ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా చాలాకాలం తర్వాత వచ్చిన కొత్త కథ ఇది. ఈ విషయంలో దర్శకుడ్ని నిజంగా అభినందించాల్సిందే. అతను ఎంచుకున్న పాయింట్ నిజంగా అద్భుతం. ఇంటర్వెల్ బ్యాంగ్‌తో అందర్నీ షాక్‌కి గురి చేసిన దర్శకుడు, క్లైమాక్స్‌లో మళ్లీ ఊహించని షాక్ ఇచ్చాడు. ఈ కథను దర్శకుడు నడిపించిన తీరును బట్టే అతనెంత సమర్థుడో అవగతం అవుతుంది. కథనంలో ఏది దాచిపెట్టాలో, ఎక్కడ ఏది రివీల్ చేయాలో బాగా తెలిసిన దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి. అందుకే.. ఈ సినిమా విజయం క్రెడిట్‌లో సింహభాగం అతనికే దక్కుతుంది. క్యారెక్టరైజేషన్లను కూడా ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో అలా ఉపయోగించుకున్నాడు తను. ఈ కథ ద్వారా స్నేహం గొప్పతనం చెప్పాడు. అమ్మానాన్నల ప్రేమ ఎంత విలువైంతో చెప్పాడు. ప్రేమకు ఎంతటి శక్తి ఉందో చెప్పాడు. నిజమైన ప్రేమ అంటే ఏంటో తెలియజేశాడు. ఇన్ని విషయాలనూ కూడా వినోదాత్మకంగా, ఎక్క డా విసుగన్నది లేకుండా చెప్పిన దర్శకుడు ప్రతిభను తప్పకుండా అభినందించాల్సిందే. టాలీవుడ్‌కి ఓ మంచి దర్శకుడు దొరికాడని చెప్పొచ్చు. ఈ సినిమాలోని ఇంటర్వెల్,క్లైమాక్స్‌లో వచ్చే మలుపులు సినిమా విజయానికి ప్రధాన పాత్రలు పోషిస్తాయి. ప్రతి మలుపు ఆయా పాత్రల గొప్ప తనాన్ని ఆవిష్కరిస్తాయి. ఆ పాత్రలు అప్పటివరకూ అనుభించిన మానసిక వేదన, కష్టం గొప్పతాన్ని తెలియజేస్తాయి. ఈ సినిమా ప్రథమార్థం అద్భుతం. ద్వితీయార్థం మహాద్భుతం. నటీనటులుమునాగా యువనటుడు హర్షిత్‌రెడ్డి చాలా గొప్పగా నటించాడు. అతని పాత్ర చిత్రణ నేటి తరం యువకులకు అద్దం పట్టేలా ఉన్నది. అతని బిహేవియర్, యాటిట్యూడ్ అందరికీ నచ్చుతుంది. కామెడీనే కాదు, ఎమోషన్స్‌ని కూడా అద్భుతంగా పలికించాడు హర్షి త్. ఇక అమూల్య పాత్ర పోషించిన స్నేహ మణిమేగలై ఈ సినిమాకు వెన్నెముక లాంటి పాత్ర పోషించింది. అసలు ఆ తరహా పాత్రలో ఆమెను ఎవరూ ఊహించలేరు. అంతఅద్భుతంగానటించింది కూడా.

### చిన్నారి లుకేమియా పేషెంట్ కల నెరవేర్చిన

## అల్లు అర్జున్ 'పుష్ప' సీన్ రీక్రియేట్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను తీర్చారు. మేక్-ఎ-విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను కలిసిన అల్లు అర్జున్, 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను ఆమెతో కలిసి రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ టీమ్ షేర్ చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ హాయ్ శ్రద్ధా, ఎలా ఉన్నావ్ అని పలకరించారు. ఆ తర్వాత 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పమని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ బియర్డ్ స్ట్రోక్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ "డ్యామ్ క్యూట్" అని మెచ్చుకున్నారు. చివరగా నువ్వు కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రా అని చెప్పారు. ఏమవ్వాలనుకుంటున్నావ్ అని అడగగా, శ్రద్ధ డాక్టర్ అవ్వాలని ఉందని బదులిచ్చింది. ఈ వీడియోను మీరు కూడా చూసేయండి. సినిమాల విషయానికి వస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో దీపికా పదుకొణె కూడా నటిస్తోంది.

# నాగదుర్గ నాయికగా తెలంగాణ నేపథ్య చిత్రం



తెలంగాణ జానపద గీతాల్లో అద్భుత నాట్యాభినయాన్ని ప్రదర్శిస్తూ మంచి పేరు సంపాదించుకుంది నాగదుర్గ. ఆమె పాటలు, ప్రైవేట్ ఆల్బమ్స్ సోషల్‌మీడియాలో రికార్డు స్థాయి వీక్షణలతో ప్రేక్షకుల్ని అలరించాయి. తాజాగా ఆమె కథానాయికగా అరంగేట్రం చేస్తున్నది. ప్రియదర్శి హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు సుకుమార్, నిర్మాత బన్నీ వాసు తెరకెక్కిస్తుండటం విశేషం. తెలంగాణ నేపథ్య కుటుంబ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రానికి వంశీ రెడ్డి దర్శకత్వం వహించనున్నారు. ఈ నెల 25న లాంఛనంగా సినిమాను ప్రారంభించి, వచ్చే నెలలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని, ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ పేర్కొన్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి.

# నటి రుక్మిణి వసంత్ డీప్‌ఫేక్ కేసు

# ముగ్గురు నిందితుల అరెస్ట్

కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలను సృష్టించి సోషల్ మీడియాలో షేర్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి 'కాంతార: చాప్టర్ 1' నటి మార్ఫ్ చేసిన విజువల్స్ క్రియేట్ చేశారని, ఆమె పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో వాటిని ఆన్‌లైన్‌లో షేర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ సందర్భంగా మూడు మొబైల్ ఫోనను స్వాధీనం చేసుకున్న అధికారులు కేసుపై వివరమైన దర్యాప్తు ప్రారంభించారు. ఏఐ జనరేటెడ్ బికినీ ఫొటోలు వైరల్ అయిన తర్వాత నటి రుక్మిణి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వైరల్ అవుతున్న విజువల్స్ పూర్తిగా ఫేక్ అని, వాస్తవం కాదని స్పష్టం చేసిన ఆమె, టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసి ంది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసు కున్న పోలీసులు నిందితులను చాకచాక్యంగా పట్టుకున్నారు. ఇక తాజాగా నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, దర్యాప్తు కొనసాగుతున్నందున కస్ట డీకి రిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com